పడాల నంద కిషోర్‌కు ఓయూ డాక్టరేట్



నవతెలంగాణ-ఓయూ

ఉమ్మడి పాలమూరు జిల్లాలోని నల్లమల్ల అటవీ ప్రాంతంలోని ఏజన్సీ గ్రామమైన బల్మూర్‌కు చెందిన పడాల రామస్వామి ఇందిరల కుమారుడు పడాల నంద కిషోర్‌కు ఓయూ డాక్టరేట్ పట్టా ప్రకటించింది. ప్రతిష్టాత్మక వందేండ్ల ఓయూలోని రాజనీతి శాస్త్రంలో సీనియర్ ప్రొ.జాడి ముసలయ్య పర్యవేక్షణలో "మహబూబ్ నగర్ జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు విధానం" పై ఆయన చేసిన పరిశోధన పత్రాన్ని పరిశీలించిన ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు బుధవారం డాక్టరేట్‌ను ప్రకటిస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. మారుమూల ఏజన్సీ గ్రామం నుంచి వచ్చిన నంద కిషోర్ ఒకవైపు పరిశోధన కొనసాగిస్తూనే మరోవైపు తెలంగాణ మలిదశ ఉద్యమంలో దళిత, బహుజన ఉద్యమాల్లో క్రియాశీలకంగా పని చేశారు. ఆయనకు డాక్టరేట్ రావడం పట్ల ప్రొఫెసర్లు, తోటి విద్యార్థులు, మిత్రులు, సహ ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

సిటీ కళాశాల అధ్యాపకురాలు ఐజాజ్ సుల్తానాకు డాక్టరేట్



నవతెలంగాణ-ధూల్ పేట్

ప్రభుత్వ సిటీ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా ఉన్న ఐజాజ్ సుల్తానాకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ పట్టా ప్రదానం చేసింది. "మత ఘర్షణలు-స్త్రీలు: హైదరాబాద్ పాత బస్తీ 1990-2010" అనే అంశంపై ఆచార్య లక్ష్మి పర్యవేక్షణలో పరిశోధన చేసి గ్రంథం సమర్పించినందుకు విశ్వవిద్యాలయం బుధవారం విడుదల చేసిన ప్రకటనలో డాక్టరేట్ ప్రకటించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.పి.బాల భాస్కర్ మాట్లాడుతూ సీనియర్ అధ్యాపకులైన ఐజాజ్ డాక్టరేట్ సాధించటం యువతరానికి స్ఫూర్తిదాయ కమన్నారు. అధ్యాపకవర్గం ఐజాజ్ ను అభినందించారు.

ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- 'మనబస్తీ-మనబడి'పై సమీక్ష



నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా సర్కార్ మన బస్తీ మన బడి కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో మన బస్తీ మన బడి కార్యక్రమం కింద జరుగుతున్న అభివృద్ధి పనులపై బుధవారం అంబర్ పేట నియోజకవర్గం పరిధిలోని కాచిగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పిచడం, వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలనేది ప్రధాన ఉద్దేశం అని చెప్పారు. పాఠశాలల్లోని వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలనే ఆలోచనతోనే కాచిగూడ పాఠశాలలో ఈ సమావేశం ఏర్పాటు చేసినట్టు మంత్రి వివరించారు. మన బస్తి మన బడి కార్యక్రమం కింద రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 26,065 పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.7,289 కోట్లను కేటాయించినట్టు తెలిపారు. ఇందులో మొదటి విడతలో 9,123 పాఠశాలల్లో పూర్తిస్థాయి అభివృద్ధి పనులు చేపట్టడానికి ఎంపిక చేసి రూ.3,497.62 కోట్లను విడుదల చేసినట్టు పేర్కొన్నారు. హైదరాబాద్ జిల్లాలో 690 పాఠశాలలు ఉండగా, మొదటి విడతలో 239 పాఠశాలలను ఎంపిక చేసినట్టు వివరించారు. ఆయా పాఠశాలల్లో టాయిలెట్స్ నిర్మాణం, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం కల్పించడం, సరిపడా ఫర్నిచర్‌ను సమకూర్చడం, అవసరమైన మరమ్మతులు చేపట్టడం వంటి పనులను చేపట్టనున్నట్టు తెలిపారు. ఇతర అధికారులు నిరంతరం పనులను పర్యవేక్షించి సకాలంలో పూర్తయ్యే విధంగా కృషి చేయాలన్నారు. పనులు మంజూరైన ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు లేదా సిబ్బంది కూడా జరుగుతున్న పనులను పర్యవేక్షించాలని సూచించారు. అభివృద్ధి పనుల పర్యవేక్షణ బాధ్యతలను జీహెచ్ఎంసీ నుంచి పోలీసు హౌసింగ్ కార్పొరేషన్‌కు అప్పగించాలని సమావేశంలో నిర్ణయించారు. జీహెచ్ఎంసీ అధికారులకు అదనపు భారం అవుతుందనే ఆలోచనతోనే ఈ నిర్ణయం తీసుకున్నారు. సమావేశం నుంచే మంత్రి శ్రీనివాస్ యాదవ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా, రాజీవ్ రతన్ తో ఫోన్‌లో మాట్లాడారు. అన్ని పాఠశాలల్లో మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని హార్టికల్చర్ అధికారులకు మంత్రి సూచించారు. కొన్ని పాఠశాలల్లో కూలిపోయే దశలో చెట్లు ఉన్నాయనీ, అలాంటి వాటిని గుర్తించి తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చిన్న చిన్న సమస్యలు ఉన్న ఆయా పాఠశాలల నిర్వాహకులు పట్టించుకోవడం లేదన్న ఫిర్యాదులు వస్తున్నాయనీ, అలాంటివి రాకుండా చూసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పాఠశాలల పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నీటి సరఫరాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలనీ, సమస్య ఉంటే సంబంధిత వాటర్ వర్క్స్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు, అన్ని సౌకర్యాలు కల్పించడం వల్ల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు మొగ్గు చూపుతారని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వమూ విద్యారంగ అభివృద్ధికి ఇంత పెద్ద మొత్తంలో నిధులను కేటాయించిన దాఖలాలు లేవన్నారు. ప్రభుత్వం చేపట్టిన మన బస్తి మన బడి కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారనున్నాయనీ, రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగనున్నదని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నగర మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్ రెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, దానం నాగేందర్, ముఠా గోపాల్, కౌసర్ మొహినోద్దీన్, విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన, కలెక్టర్ అమయ్ కుమార్, వాటర్ వర్క్స్ ఎండీ దాన కిషోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్, విద్యుత్ శాఖ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జియా ఉద్దీన్, కార్పొరేషన్ చైర్మన్లు రావుల శ్రీధర్ రెడ్డి, గజ్జెల నగేష్, రోహిణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రసన్న, కార్యదర్శి పద్మజ, వివిధ శాఖల అధికారులు, బేవరేజ్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జల నాగేష్, స్థానిక నాయకులు డాక్టర్ శిరీష యాదవ్, డాక్టర్ ఓం ప్రకాష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు భీష్మ దేవ్, ధాత్రిక్ నాగేందర్ బాబ్జి, ప్రధాన కార్యదర్శి సద్మా నదు పాల్గొన్నారు.

డ్రయినేజీ సమస్యను పరిష్కరించాలని ధర్నా



నవతెలంగాణ-మెహదీపట్నం

భోజగుట్ట ప్రాంతంలో ఏర్పడిన డ్రయినేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) నాంపల్లి కార్యదర్శి మల్లేష్ డిమాండ్ చేశారు. భోజగుట్ట శివాజీ నగర్ ఎర్రజెండా కింది ప్రాంతంలో డ్రయినేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) నాయకత్వంలో గుడిమల్కాపూర్‌లోని వాటర్ వర్క్స్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ భోజగుట్ట శివాజీనగర్ ప్రాంతంలోని ఎర్రజెండా కింద భాగంలో మురుగునీరు నెల రోజులుగా ఏరులై పారుతుండటంతో ఆ ప్రాంతం దుర్గంధమయంగా తయారైందన్నారు. మురుగు నీటి వల్ల దోమలు విపరీతంగా పెరిగి ప్రాంత ప్రజలు విష జ్వరాలతో బాధపడుతున్నారని తెలిపారు. అధికారులు వెంటనే డ్రయినేజీకి మరమ్మత్తులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అక్కడ ఉన్న డ్రయినేజీ పైపులు 15 ఏండ్ల కిందట ఏర్పాటు చేశారనీ, గత భారీ వర్షాల కారణంగా అవి మట్టితో నిండిపోయి పాడై పోయాయని తెలిపారు. ఆ పాత పైపుల స్థానంలో కొత్త పైపులు ఏర్పాటు చేస్తే డ్రయినేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. వెంటనే తగు చర్యలు చేపట్టాలని కోరుతూ జనరల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు శంకర్, అంజయ్య బస్తీవాసులు సుధాకర్, జనార్దన్, ఆనంద్, అజ్మత్, శ్రీనివాస్, ఇమామ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఎంపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు



నవతెలంగాణ-బంజారాహిల్స్

సీఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ దినేష్ చౌదరి బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓంపీ స్థాయిలో ఉన్న రేవంత్‌రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. రాహుల్ గాంధీ పై అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ బిశ్వాస్ అనుచిత వ్యాఖ్యలు చేసిన సమయంలో దేశంలోనే మొదట ఖండించింది ముఖ్యమంత్రి కేసీఆర్ అనీ, అలాంటి నేతను తిట్టడం రేవంత్ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ఇదే వ్యాఖ్యలు రేవంత్ ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో చేసి ఉంటే మరోలా ఉండేదన్నారు. 60 లక్షల సభ్యత్వం గల బీఆర్ఎస్ శ్రేణులు ఒక్క నిమిషం సహనం కోల్పోతే పరిస్థితి విషమిస్తుందని హెచ్చరించారు.

ఆయా కాలనీల్లో డిప్యూటీ స్పీకర్ పాదయాత్ర



నవతెలంగాణ-ఓయూ

మెట్టుగూడ, బౌద్ధనగర్ మున్సిపల్ డివిజన్ల పరిధుల్లో బుధవారం డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ ఇంటింటికీ తిరుగుతూ లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు. మెట్టుగూడ కార్పొరేటర్ రాసురి సునీత, బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ, బీఆర్ఎస్ యువ నేత తీగుల్ల కిరణ్ కుమార్‌లతో పాటు నేతలు అధికారులతో కలిసి రూ.42 లక్షల విలువ చేసే 47 చెక్కులను పద్మారావు గౌడ్ అందజేశారు. విజయపురి కాలనీ, హమాలీ బస్తీ, మెట్టుగూడ, పోస్టాఫీస్ గల్లీ, దూద్ బావి, సంజయ్ గాంధీ నగర్, అంబర్ నగర్, ఈశ్వరి బాయి నగర్, పార్శిగుట్ట, అశోక నగర్, బౌద్ధనగర్, పుల్లయ్య బావి, మధురా నగర్ ప్రాంతాల్లో పద్మారావు గౌడ్ పాదయాత్ర సాగింది.

రూ.కోట్లతో అభివృద్ధి పనులు..

సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో రూ.కోట్లతో వివిధ అభివృద్ధి పనులను చేపడుతూ దశాబ్దాల అపరిష్కృత సమస్యలను పరిష్కరిస్తున్నామని పద్మారావు గౌడ్ అన్నారు. బౌద్ధనగర్ డివిజన్ పరిధిలో రూ.1.50 కోట్ల ఖర్చుతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ కంది శైలజ, అధికారులు, నేతలతో కలిసి ప్రారంభించారు. సంజయ్ గాంధీనగర్ లో రూ.35 లక్షల ఖర్చుతో సివరేజీ లైన్ల నిర్మాణం, అంబర్ నగర్ ఏకశిలా మెడికల్ హాల్ వద్ద రూ.95 లక్షల ఖర్చుతో నాలా పై స్లాబ్ నిర్మాణం, అంబర్ నగర్ చిల్లా వద్ద రూ.29 లక్షల ఖర్చుతో సివరేజ్ లైన్ ఏర్పాటు పనులు, బౌద్ధ నగర్ లో రూ.22 లక్షల ఖర్చుతో సీసీ రోడ్డు నిర్మాణం, ఈశ్వరి బాయి నగర్ లో రూ.12 లక్షల ఖర్చుతో సివరేజ్ లైన్ నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మారావుగౌడ్ మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా వివిధ సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం నుంచి అదనంగా నిధులను సమకూర్చుతున్నామని తెలిపారు. అధికార యంత్రాంగం ప్రజా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలలో జలమండలి జనరల్ మేనేజర్ రమణారెడ్డి, జీహెచ్ఎంసీ ఈఈ ఆశాలత్, బీఆర్ఎస్ యువ నేత కిరణ్ కుమార్, నేతలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేటి యువత మహనీయుల అడుగుజాడల్లో పయనించాలి

నవతెలంగాణ-హిమాయత్ నగర్

మహనీయుల అడుగుజాడల్లో నేటి యువత పయనించాలని భారత జాతీయ లోక్ దళ్ పార్టీ జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం హిమాయత్ నగర్ లోని పార్టీ కార్యాలయంలో లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అవినీతి మచ్చలేని ప్రధానిగా లాల్ బహదూర్ శాస్త్రి పేరు సంపాదించారన్నారు. జై జవాన్ జై కిసాన్ నినాదాన్ని రూపొందించిన గొప్ప నేత భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి అని కొనియాడారు. మహనీయుల ఆశయ సాధనకు నేటి యువత నడుం బిగించాలన్నారు. ఇటీవల కాలంలో మరణించిన నేతలు డాక్టర్ ఎం.శ్రీధర్ రెడ్డి, గంగుల మల్లయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు రేవంత్, గంగుల శ్రీధర్, నాగేందర్, సలావుద్దీన్, విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

వాటర్ వర్క్స్ పనులు ప్రారంభం



నవతెలంగాణ-ఓయూ

సీతాఫల్‌మండిలోని వాటర్ ట్యాంక్‌కు జరుగుతున్న మరమ్మత్తులతో పాటు వాటర్ ట్యాంక్ మేయింటనెన్స్ పనులను కార్పొరేటర్ సామల హేమ బుధవారం ప్రారంభించారు. ఈ పనులను రూ.5 లక్షలతో చేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ అన్విత్, బీఆర్ఎస్ నాయకులు శైలేందర్, సరోజిని, అనిత, లలిత, అరుణ, పద్మ, అర్చన, ప్రవళిక, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-ధూల్ పేట్

కర్నాటక రాష్ట్రం బెంగళూరులో ఈ నెల 18-22 వరకు జరగనున్న సీఐటీయు ఆలిండియా 17వ మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ సౌత్ జిల్లా ఉపాధ్యక్షులు కె.జంగయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అన్ని ప్రాంతాల్లో సీఐటీయూ జెండాలను ఎగరేయాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం గోషామహల్ జోన్ బేగంబజార్ లేబర్ అడ్డా వద్ద సీఐటీయూ జెండాను కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి సీఐటీయూ నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు తుపాకి ఆంజనేయులు, జిల్లా కోశాధికారి నెమ్మాది కిరణ్, అడ్డా నాయకులు అప్పారావు, శివ, తదితరులు పాల్గొన్నారు.

అరుణోదయ కాలనీలో సివరేజీలైన్ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ డివిజన్ పరిధిలోని అరుణోదయ కాలనీలో నూతన సీవరేజ్ పైప్ లైను ఏర్పాటు చేసి డ్రయినేజీ సమస్యను పరిష్కరించాలని జలమండలి అధికారులకు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ సూచించారు. అరుణ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాటర్ వర్క్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ జలమండలి అధికారులు సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు డేనియల్, ప్రధాన కార్యదర్శి ఆనంద్, నాయకులు వీరేందర్, విశ్వనాథ్. ముషీరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ శ్రీధర్‌రెడ్డి, మహంకాళి టెంపుల్ చైర్మన్ ఎయిర్టెల్ రాజు శివాలయం టెంపుల్ చైర్మన్ శ్రీధర్ చారి నాయకులు శివ ముదిరాజ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పీఈటీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్/మెహదీపట్నం

23 వేల పీఈటీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగ అభ్యర్థులు, నిరుద్యోగులు టీఎస్‌పీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించారు. తెలంగాణ పీఈటీ నిరుద్యోగ సంఘం చైర్మన్ సైదులు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల - కాలేజీ స్థాయిలో వ్యాయామ విద్యను నిర్వీర్యం చేస్తుందన్నారు. వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. వ్యాయామ విద్యను నిర్లక్ష్యం చేయడం వల్ల ఒలంపిక్ గేమ్స్‌లలో మన దేశానికి ఒక్క స్వర్ణ పతకం కూడా కూడా లభించడం లేదన్నారు. ప్రపంచంలో భారతదేశంకు ఒక స్వర్ణ పతాకం కూడా రాకపోవడం అవమానకరమన్నారు. కొరియా, జపాన్, జర్మనీ, ఇంగ్లాండ్ లాంటి చిన్న దేశాలు పదుల సంఖ్యలలో స్వర్ణ పతకాలు సాధిస్తుంటే ప్రపంచంలోనే గొప్పగా ఉన్న మన దేశం ఒక స్వర్ణ పతాకం కూడా సాధించకపోవడం సిగ్గుచేటన్నారు. వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకపోవడంతో సమాజం మీద ప్రత్యక్షంగా, పరోక్షంగా తీవ్ర దుష్పరిణామాలు ఏర్పడుతున్నాయన్నారు. పాఠశాల స్థాయిలో వ్యాయామం విద్య లేకపోవడంతో చిన్న వయసులోనే 25 ఏండ్లకే డయాబెటిక్, 30 ఏండ్లకే బీపీ, 35 ఏండ్లకే హార్ట్ ఎటాక్స్ వస్తున్నాయన్నారు. మంచి ఆరోగ్యం ఉంటేనే విద్యార్థులు చదువులో రాణిస్తారన్నారు. పాఠశాల స్థాయిలో గేమ్స్, స్పోర్ట్స్ క్రమం తప్పకుండా ఉంటే విద్యార్థులకు మంచి ఆరోగ్యం, మంచి చదువు లభిస్తుందన్నారు. కరోనా తర్వాత కూడా ప్రభుత్వం వ్యాయామ విద్య ప్రాధాన్యతను గుర్తించకపోవడం సిగ్గుచేటు అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టుల భర్తీని ఉద్యోగాలిస్తున్నామనే కోణంలో చూడరాదన్నారు. జాతి ఆరోగ్యం, ప్రజలకు మంచి ఫిజికల్ ఫిట్నెస్ ఇస్తున్నామనే కోణంలో చూడాలి అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన 8 ఏండ్ల పాలనలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న పీఈటీ అండ్ పీడీ పోస్టులను భర్తీ చేయాలని ఈ ప్రభుత్వానికి ఎన్నోసార్లు మొర పెట్టుకున్నా మన గోడు వినని నాయకుల వల్ల మన ఆవేదన అరణ్య రోదనగా మిగిలిపోయిందన్నారు. సైదులు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 8 ఏండ్లు దాటినా ఇంతవరకు నిరుద్యోగులకు ఉద్యోగాలు రాకపోవడం దౌర్భాగ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగులు పాల్గొన్నారు.

డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత తనిఖీలు



నవతెలంగాణ-ఓయూ

నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డితో కలిసి బుధవారం తార్నాక డివిజన్‌లోని హనుమాన్ నగర్‌లో జలమండలి ద్వారా చేపట్టిన ప్రోటోకాల్ భద్రత బృందం వాహనం ద్వారా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ డివిజన్‌లో ఉన్న అక్రమ కనెక్షన్ సరఫరా చేసుకున్న వారి మీద ఈ తనిఖీ ద్వారా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరికీ మంచినీటి సరఫరా కనెక్షన్‌ను అప్లై చేసి కనెక్షన్ తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జలమండలి ప్రోటోకాల్ భద్రత బృందం అశోక్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

సూత్ర ప్రీమియం ఫ్యాషన్ ప్రదర్శన ప్రారంభం



నవతెలంగాణ-బంజారాహిల్స్

సూత్ర ప్రీమియం మూడురోజుల ఫ్యాషన్ ప్రదర్శన బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణలో బుధవారం అందాల తారల సందడితో ప్రారంభమైంది. దేశం అంతటా ఉన్న ప్రతిభావంతులైన భారతీయ ఫ్యాషన్ డిజైనర్లు తమ డిజైన్‌లను ప్రీమియం కస్టమర్‌లకు ప్రదర్శించడానికి ప్రముఖ నటీమణులు స్పందన పల్లి, మోడల్స్ సమ్యూ రెడ్డి, యామిని శ్రీనివాస్, రితిక, సూత్రా ఒక వేదిక కానుందని వారు తెలిపారు. మెజార్టీ పాల్గొనే బ్రాండ్‌లు మార్కెట్‌లోని ప్రీమియం బ్రిడ్జ్-టు-లగ్జరీ విభాగాల్లో ఉంచబడతాయి. అనేక భాగస్వామ్య వ్యాపారాలు చిన్న మధ్య తరహా సంస్థలుగా ఉంటాయి. షాపింగ్ ఫెయిర్‌లో మహిళల ఎత్నిక్ వేర్, అకేషన్ వేర్, ట్రెడిషనల్ వేర్ ఫ్యూజన్ వేర్ ఉంటాయి. ఈ వెంట్‌లో ప్రదర్శించబడే ఇతర ఉత్పత్తి వర్గాల్లో నగలు, ఉపకరణాలు, బహుమతి వస్తువులు, హోమ్‌వేర్ హస్తకళలు ఉన్నాయి. ఈ వ్యాపారం దేశం అంతటా మహిళల దుస్తులపై దృష్టి సారించే ఫ్యాషన్ ఫెయిర్‌లను నిర్వహిస్తుందన్నారు. ప్రీమియం ఇండియన్ బ్రాండ్‌లకు కొత్త కస్టమర్ డెమోగ్రాఫిక్‌లను చేరుకోవడానికి ఒక ప్లాట్‌ఫామ్‌ను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రత్యేకించి వారు ఇటుక మోర్టార్ రిటైల్ ఉనికిని కలిగి లేని ప్రదేశాల్లో సూత్ర ప్రదర్శనలు విలాసవంతమైన సాంప్రదాయ భారతీయ దుస్తులను ఆధునిక రంగుల పాలెట్‌ల ట్విస్ట్‌తో అందిస్తాయి.

కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్‌ను పర్మినెంట్ చేయాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

కాంట్రాక్ట్ వ్యవస్థను బలోపేతం చేస్తూ కార్మికవర్గాన్ని దోచుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించాలని పద్మ భూషణ్ అవార్డు గ్రహీత, బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలన కోసం పోరాడిన ప్రొఫెసర్ శాంతా సిన్హా కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రగతిశీల కస్తూర్బా గాంధీ విద్యాలయం (కేజీబీవీ) నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర ప్రథమ మహాసభను బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ శాంతా సిన్హా మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పని చేస్తున్న కాంట్రాక్ట్ మహిళా కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తుందన్నారు. వారిని అణగదొక్కుతుందనీ, వారి శ్రమను దోచుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. బాల కార్మికుల నిర్మూలనలో కేజీబీవీలు కృషి చేసినట్టు తెలిపారు. ఆ కృషిలో కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ పాత్ర ముఖ్యమైనదనీ,వారిని ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తుందని ప్రశ్నించా రు. గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు, పీఎఫ్, ఈఎస్ఐ, కనీస భద్రతతో కూడిన హక్కులు లేకుండా కార్మికులతో వెట్టి చేయించుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఇప్పటికైనా మీ పాలన విధానాలను సమీక్షించుకుని ప్రజలకు కార్మికవర్గానికి అనుకూలమైన విధానాలను రూపొందించుకుంటే మీకు రాజకీయ భవిష్యత్తు శూన్యమన్నారు. ఈ మహాసభలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు టి.శ్రీనివాస్, ఐఎఫ్టియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్దన్, పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు జి.ఝాన్సీ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అరుణ, కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంట నాగయ్య, ప్రధాన కార్యదర్శి వై.గీత తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ సభ్యులు అమృత, రఫియా, శ్రీలత, శమంత, అశ్విని, కవిత, రేణుక, సరస్వతి, కల్యాణి, సునీత, ఎల్లమ్మ, నీల బాయ్, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

దూసిమిస్‌ను విజయవంతం చేయండి



నవతెలంగాణ-ఓయూ

దూసిమస్ వి లీడ్ లాస్ట్ స్టూడెంట్స్ లిటరరీ కల్చరల్ ప్రోగ్రాంను విజయవంతం చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ లా ప్రొ.వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. ఓయూ న్యాయ కళాశాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10, 11 తేదీల్లో విద్యార్థులు డిసిమస్ పేరుతో నిర్వహించనున్న సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలను రాష్ట్రంలోని అన్ని న్యాయ కళాశాలల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలిపునిచ్చారు. బుధవారం తన కార్యాలయంలో డిసీమస్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. 2011లో ప్రారంభమైన ఈ కార్యక్రమం వేలాదిమంది న్యాయ విద్యార్థులను ఒకే సాహిత్య సంస్కృతిక వేదికగా తమ ప్రతిభను కనపరిచే విధంగా వివిధ పోటీలను నిర్వహించి గెలుపు ఓటములతో సంబంధం లేకుండా పోటీతత్వాన్ని నేర్పించడానికి న్యాయ విద్యార్థుల మధ్య ప్రతిభ పాటలను పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. యూనివర్సిటీ న్యాయ కళాశాల చివరి సంవత్సరం విద్యార్థులు లీడ్ తీసుకున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వంశీ సచిన్‌లను ఆయన అభినందించారు.

గీత పారిశ్రామిక సహకార సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి



నవతెలంగాణ-అడిక్ మెట్

గీత పారిశ్రామిక సహకార సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని సంఘం అధ్యక్షులు భిక్షపతి గౌడ్ తెలిపారు. బుధవారం అడిక్ మెట్ డివిజన్ లోని ఈ సేవా సెంటర్ వద్ద గల దావత్ మినీ ఫంక్షన్ హాల్‌లో గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలను కో-ఆపరేటివ్ ఇన్‌స్పెక్టర్ ఎన్నికల అధికారి సిద్ధ రమేష్ సమక్షంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ముషీరాబాద్ గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా భిక్షపతి గౌడ్ ప్యానెల్ శిరీష్ గౌడ్ ప్యానల్ పై 10 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఈ సందర్భంగా భిక్షపతి గౌడ్ మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గంలో గీత పారిశ్రామిక సహకార సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. గీత కార్మికులకు అన్ని విధాలుగా అండగా ఉంటూ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. అందరి సమన్వయంతో ముందుకెళ్తామని తెలిపారు. సభ్యులుగా వేణుగౌడ్, మహేష్ గౌడ్, సత్యనారాయణ, నరసింహ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పి.లక్ష్మణ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు పీజేఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ-బంజారాహిల్స్

నేడు మాజీ సీఎల్పీ నాయకులు పి.జనార్దన్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకుని పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని లైబ్రరీ సర్కిల్ (బడా గణేష్) వద్ద ఉదయం 8 గంటలకు పీజేఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్టు స్థానిక కార్పొరేటర్, పీజేఆర్ ఫౌండేషన్ చైర్మెన్ పి.విజయారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సంస్కృతీ సాంప్రదాయాలకు నిలువుటద్దం సంక్రాంతి



నవతెలంగాణ-బంజారాహిల్స్

సంక్రాంతి పండుగ మన సాంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దమని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. బుధవారం జూబ్లీహిల్స్ డివిజన్‌లో జరిగిన సంక్రాంతి ముగ్గుల పోటీలు అభిమానం గుండెల్లో నిలిచిపోయేలా సంక్రాంతి ముగ్గులు ప్రత్యేకంగా వేసిన మహిళలకు, యువతులతో కైట్ ఫెస్టివల్ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ఆయన స్థానిక కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ తో కలిసి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.

నవతెలంగాణ 2
ఎల్బీనగర్
గురువారం 12 జనవరి 2023

ముగ్గుల పోటీలతో మహిళల్లో నూతనోత్సాహం

- కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసే ముగ్గుల పోటీలు మహిళల్లో నూతన ఉత్సాహాన్ని కలిగిస్తాయని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని భీం రెడ్డి నగర్‌లో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో పాల్గొని మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు కరుణాకర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, కరుణాకర్, గోపి, వెంకట చారి, 5వ డివిజన్ మహిళ ప్రెసిడెంట్ పూర్ణిమ, పద్మ, ఇంద్ర, రజిత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సెర్చ్ ఒలంపియాడ్‌లో శ్రీ చైతన్య ప్రతిభ



నవతెలంగాణ మీర్‌పేట్

మీర్‌పేట్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు జాతీయ సెర్చ్ ఒలంపియాడ్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సతీష్ 129 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్టీఎస్ఈ పరీక్షలకు ఎంపిక అయినందుకు విద్యార్థులను అభినందించారు. ఇదే పట్టుదలతో విద్యార్థులు చదివి మరింత ముందుకు వెళ్లాలని పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏజీఎం సతీష్, డీన్ ప్రవీణ్, కోఆర్డినేటర్ రఘువంశీ, వైస్ ప్రిన్సిపల్ ధనలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల మత్తులో జీవితం చిత్తు

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- 'యాంటీ డ్రగ్స్-ఉమెన్స్ సేఫ్టీ' అంశంపై అవగాహనా సదస్సు



నవతెలంగాణ-మీర్‌పేట్

మాదకద్రవ్యాల మత్తులో పడి యువత జీవితాన్ని పాడు చేసుకోవద్దని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో 'యాంటీ డ్రగ్స్-ఉమెన్స్ సేఫ్టీ' అంశంపై విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిషేధిత మత్తు పదార్థాలకు (డ్రగ్స్) యువత దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాల మత్తులో యువతీ యువకులు నేరాలకు పాల్పడి సమాజంలో నేరస్తులుగా మారవద్దని సూచించారు. డ్రగ్స్ వాడిన రవాణా చేసిన చట్టరీత్యా నేరమని అందుకు కఠినంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చట్ట ప్రకారం హెరాయిన్, కొకైన్, గంజాయి లాంటి మత్తు పదార్థాలు ఒక్కసారి అలవాటు పడితే వాటిని మర్చిపోవడం చాలా కష్టమని అందుకు వాటికి దూరంగా ఉండాలన్నారు. యువత చెడు దారుల్లో ఉండకుండా సరైన మార్గంలో నడుచుకోవాలని చెప్పారు. గంజాయి అమ్ముతూ లేక రవాణా చేస్తూ పట్టుబడ్డా గరిష్టంగా 20 ఏండ్ల వరకు శిక్ష ఉంటుందన్నారు. కొన్ని సమయాల్లో మరణశిక్షలు పడే అవకాశం ఉందన్నారు. ఈ మత్తు పదార్థాలు మానవుని మెదడుపై నేరుగా ప్రభావం చూపుతుందన్నారు. విచక్షణ కోల్పోతున్నారన్నారు. ఉన్నత చదువులు చదువుకుని తమ భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీసీపీ సన్ ప్రీత్ సింగ్, షీ టీమ్స్ సలీమా, మీర్‌పేట్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నేహా జైస్వాల్, రాష్ట్ర గ్రంథాలయ చైర్మెన్ శ్రీధర్, మోటివేషనల్ ఉపన్యాసకులు కృష్ణ చైతన్య రెడ్డి, ఏసీపీ పురుషోత్తం రెడ్డి, మీర్‌పేట్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్స్, కానిస్టేబుల్స్, వివిధ కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భవితకు భరోసానిచ్చిన సెట్విన్ సెంటర్

సెట్విన్ సెంటర్. ఈ పేరు వినగానే మహిళలు, నిరుద్యోగ యువతీ, యువకులకు శిక్షణ, ఉపాధి అవకాశాలు గుర్తుకు వస్తాయి. సుమారు 45 ఏండ్ల కిందట (1978లో) అప్పటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి ఓల్డ్ సిటీ మహిళలకు, యువతకు ఉపాధి రంగాల్లో శిక్షణ ఇవ్వాలనే సంకల్పంతో హైదరాబాద్ జిల్లా పరిధిలోని పురానా హవేలీ ప్రాంతంలో సెట్విన్ సంస్థను నెలకొల్పారు. సెట్విన్‌ను స్థాపించిన నాటి నుంచి నేటి వరకు కొన్ని లక్షల మంది మహిళలకు, నిరుద్యోగ యువతీ, యువకులకు అనేక ఉపాధి రంగాల్లో శిక్షణ ఇవ్వడంతో పాటు జాబ్ మేళాల ద్వారా ఉపాధి కల్పించి ఎంతో మంది భవితకు భరోసానిచ్చింది సెట్విన్. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనే ఏడాదిగా శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ నేడు యాన్యువల్ డేకు సిద్ధమైన సెట్విన్‌పై ప్రత్యేక కథనం.

నవతెలంగాణ-బోడుప్పల్

సెట్విన్ సంస్థ సేవలు హైదరాబాద్ ఓల్డ్‌సిటీ నుంచి క్రమంగా ట్విన్ సిటీ (సికింద్రాబాద్ ప్రాంతంలో) లోను విస్తరించారు. అయితే సెట్విన్ సేవలను మేడ్చల్ జిల్లాలోని మహిళలకు, నిరుద్యోగ యువతకు అందించాలని కోరుతూ పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డితో పాటు పాలకవర్గ సభ్యులు, ముఖ్యంగా మహిళా కార్పొరేటర్లు, కమిషనర్ డా.పి.రామకృష్ణ రావు సెట్విన్ యాజమాన్యంను కోరడంతో పాటు శిక్షణ ఇచ్చేందుకు పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో ప్రత్యేకంగా భవనం కేటాయిస్తామని హామీ ఇవ్వడంతో 2021 సెప్టెంబర్ 2న పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సెట్విన్ కేంద్రానికి మంత్రులు కేటీఆర్, మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి చేతుల మీదుగా అంకురార్పణ జరిగింది.

ఏడాదిలోనే 1,227 మందికి శిక్షణ

పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో సెట్విన్ కేంద్రం ఏర్పాటు చేసి ఏడాది పూర్తయింది. ఈ సంవత్సర కాలంలో సుమారు 22 ఉపాధి కోర్సుల్లో 1,227 మందికి నాలుగు బ్యాచులుగా శిక్షణ ఇచ్చామని పీర్జాదిగూడ సెట్విన్ ఇన్‌ఛార్జి వనజా తెలిపారు. శిక్షణ పొందిన ప్రతి ఒక్కరూ ఉపాధి పొందుతున్నారని, కొందరు బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్కు, టైలరింగ్, జ్యూట్ బ్యాగుల తయారీ, ఏసీ, రిఫ్రిజిరేటర్ తదితర శిక్షణ తీసుకొని స్వయం ఉపాధి పొందుతున్నారని, అలాగే కంప్యూటర్ ఇతర



బ్యూటీషియన్ శిక్షణ పొందుతున్న మహిళలు

కోర్సులలో శిక్షణ తీసుకున్న వాళ్లు జాబ్ మేళా ద్వారా ఎంపికై అనేక మంది వివిధ పరిశ్రమలలో ఉపాధి పొందుతున్నారని చెప్పారు. సుమారు 11 మంది సెట్విన్ ఉద్యోగులు వివిధ అంశాలపై శిక్షణ ఇస్తున్నారని చెప్పారు. స్వయం ఉపాధి అవకాశాల కోసం సెట్విన్ నిర్వహిస్తున్న కార్యకలాపాలు ఎంతో బాగున్నాయని, మహిళలు, యువతీ యువకులకు ఎంతో మేలు చేయడమే కాకుండా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ఇప్పటికే శిక్షణ పూర్తి చేసుకున్న వారికి నేడు మేయర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను ప్రదానం చేస్తామని ఆమె తెలిపారు.

శిక్షణ ఇస్తున్న అంశాలు

నిరుద్యోగ యువతీ యువకులు, మహిళలు స్వయం ఉపాధి శక్తులుగా ఎదగాలనే సంకల్పంతో వృత్తి విద్య, నైపుణ్య శిక్షణకు సంబంధించిన కంప్యూటర్, బ్యూటీషియన్, టైలరింగ్, ఏసీ, ఫ్రిడ్జి, మొబైల్, సీసీటీవీ రిపేరింగ్, మెహందీ, మగ్గం వర్క్స్, బ్యాగ్ ప్యాకింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, ప్రీ ప్రైమరి టీచర్ ట్రైనింగ్ వంటి సుమారు 22 ఉపాధి కోర్సులలో శిక్షణ ఇస్తున్నారు.

భవిష్యత్‌లో శిక్షణ ఇవ్వనున్న కోర్సులు

యువతీ యువకులకు మరింత మెరుగైన రంగాల్లో శిక్షణ అందించాలనే సంకల్పంతో నిర్మాణ రంగంలో ఉపాధి లభించే కార్పెంటరీ, ప్లంబింగ్ అండ్ సానిటేషన్, బిల్డింగ్ కార్పెంటరీ, బార్ బెండింగ్, పెయింటింగ్, డెకరేషన్, వెల్డింగ్, ఆర్కిటెక్ట్ వల్ అసిస్టెంట్ షిప్, కర్టెన్ అండ్ గార్మెంట్ స్టిచ్చింగ్, ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, స్టోర్ కీపర్, ల్యాండ్ సర్వేయర్ తదితర కోర్సులు ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సెట్విన్ ఇన్‌చార్జి తెలిపారు.



ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన అధ్యయన బృందం

అతివలు అదేరువు-ఆత్మవిశ్వాసం

- మేయర్ జక్క వెంకట్ రెడ్డి ప్రత్యేక చొరవతో పీర్జాదిగూడలో సెట్విన్ సెంటర్ ఏర్పాటు
- ఏడాదిలోనే 1,227 మందికి 22 అంశాలపై శిక్షణ
- నేడు యాన్యువల్ డేకు సిద్ధం
- శిక్షణ పూర్తిచేసుకున్న వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేయనున్న మేయర్

మహిళలకు, నిరుద్యోగ యువతకు భరోసా



నేటి ఆధునిక మహిళ ఇంట గెలిచి రచ్చ గెలుస్తుంది. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మెజార్టీ మహిళలు ప్రస్తుతం తమకు ఇష్టమైన రంగంలో శిక్షణ పొంది విజయాలను సాధిస్తూ తమకు సాటి లేదని నిరూపిస్తున్నారు. ఇలా నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్న మహిళలకు సెట్విన్ ఓ వారధిలా ఉంటూ అతివలలో ఆత్మ విశ్వాసం నింపి స్వయం ఉపాధి మార్గాల వైపు అడుగులు వేయిస్తుంది. ఈ పోటీ ప్రపంచంలో కుంటుంబాన్ని నడుపుతూనే.. అతివలు అభిరుచికి తగిన రంగంలో విజేతలుగా నిలుస్తున్నారు. అలాగే నిరుద్యోగ యువత చెడు వ్యసనాలవైపు వెల్లకుండ ఉపాధి అవకాశాలలో శిక్షణ తీసుకుని కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటున్నారు. ఇప్పటికే చాలా మంది ఉద్యోగాలు పొందడమే కాకుండా సొంతంగా వ్యాపారాలు ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉంది.

-జక్క వెంకట్ రెడ్డి, మేయర్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్

భారం కావద్దనే నేర్చుకుంటున్న



నా వయసు సుమారు 60 సంవత్సరాలు. కుటుంబానికి భారం కావద్దనే ఉద్దేశంతోనే సెట్విన్ శిక్షణ కేంద్రంలో చేరాను. కుట్టు మిషన్, ఫ్యాషన్ డిజైనింగ్‌లో శిక్షణ తీసుకుంటున్నాను. భవిష్యత్‌లో ఇది నాకు ఉపాధి ఇవ్వడంతో పాటు కాలక్షేపంగా కూడా ఉంటుందనే నమ్మకం ఉంది. నిరుద్యోగ యువతతో పాటు మహిళలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

-విజయ, మారుతీ నగర్, పీర్జాదిగూడ

'విద్యతోనే దేశ భవిష్యత్'



నవతెలంగాణ-సంతోష్‌నగర్

విద్యతోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని డిప్యూటీ ఈవో రాధాకృష్ణ అన్నారు. బుధవారం జయనగర్ కాలనీలోని సెయింట్ ఆండ్రూస్ హైస్కూల్‌లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న సైన్స్ ఫెయిర్ బుధవారం అట్టహాసంగా మొదలైంది. కార్యక్రమానికి సైదాబాద్ డిప్యూటీ డీఈవో డాక్టర్ టి. రాధాకృష్ణ, డీఆర్‌ఎల్ శాస్త్రవేత్త బి.పెంచలరావు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మానవీయ విలువలు పాటిస్తూ కష్టపడి ఉన్నత స్థాయికి చేరాలన్నారు. తదనుగుణంగా ఆలోచనా విధానాన్ని రూపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ అవకాశాలు వినియోగించుకోవడంపై దృష్టి సారించాలనానరు. క్రమశిక్షణ తప్పక పాటించాలన్నారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన నమూనాలను తిలకించి పలు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రశాంతిరెడ్డి, కరస్పాండెంట్ పాల్, ఇన్‌చార్జిలు భారతీసింగ్, గీత, సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల సూచనలు పాటించండి

- సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సీతారాం



నవతెలంగాణ-సరూర్‌నగర్

సంక్రాంతి పండుగకు ఊరికి వెళ్లేవారు పోలీసుల సూచనలు పాటించాలని సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సీతారాం కోరారు. బుధవారం పోలీస్ స్టేషన్‌లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆటో ద్వారా ప్రచారం, బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ దొంగతనాల నివారణకు ప్రజల సహకారం ఎంతో ముఖ్యమన్నారు. ఊరికి వెళ్లే సమయంలో వీలైనంతవరకు ఇంటిలో విలువైన వస్తువులు, నగదును ఉంచకుండా బ్యాంక్ లాకర్‌లో భద్రంగా దాచుకోవాలన్నారు. ఇంటి ముందు తలుపులకు సెంట్రల్ లాక్ వేసి బయట గొళ్లెం పెట్టొద్దన్నారు. సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయో లేదో చూసుకోవాలన్నారు. ఊరికి వెళ్లేటప్పుడు మీకు నమ్మకమైన వారికి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. ఎవరి మీద అనుమానం వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 100కు, పోలీస్ కంట్రోల్ రూమ్ 9494721100, వాట్సాప్ నెంబర్ 9490 617111 సంప్రదించవచ్చన్నారు. కార్యక్రమంలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఎస్ రవిబాబు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇండస్ వ్యాలీ పాఠశాల వార్షికోత్సవం



నవతెలంగాణ-తుర్కయాంజల్

విద్యార్థి భవిష్యత్ తరగతిలో నిర్మితమౌతుందని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి విజయసేన్ రెడ్డి అన్నారు. తుర్కయాంజల్‌లోని ఇండస్ వ్యాలీ పాఠశాలలో 6వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన విజయసేన్ హాజరై మాట్లాడుతూ ఇండస్ వ్యాలీ పాఠశాల మంచి వాతావరణంలో నిర్మించారని యాజమాన్యాన్ని కొనియాడారు. విలువలతో కూడిన విద్యను అందించాలని సూచించారు. క్రీడల్లో అత్యుత్తమ ప్రదర్శన కనపరిచిన విద్యార్థులను సత్కరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ సుధీర్, సెక్రటరీ రాఘవ రెడ్డి, డైరెక్టర్స్ కె.సంజీవ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రియ డొమినిక్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను విజయవంతం చేయాలి

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించే తీరును ఏర్పాట్ల గురించి చర్చించారు. సమావేశంలో కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి ఎగ్జిబిషన్‌లో ట్రాఫిక్ స్టాల్ ప్రారంభం





నాంపల్లి ఎగ్జిబిషన్‌లో ట్రాఫిక్ స్టాల్‌ను సీపీ సీవీ ఆనంద్ బుధవారం ప్రారంభించారు. చిన్నారుల్లో ట్రాఫిక్ అవగాహన పెంచేందుకు ఎంతో ఉపయోగపడుతుందని సీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్‌బాస్, అదనపు సీపీ సుధీర్‌బాబు, అదనపు సీపీ ఏఆర్ శ్రీనివాస్‌తోపాటు డీసీపీలు, ఏసీపీలు, సీఐలు పాల్గొన్నారు. -నవతెలంగాణ, సిటీబ్యూరో

టీఎస్ యూటీఎఫ్
రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

- ఆహ్వాన సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఈ.గాలయ్య





నవతెలంగాణ-తుర్కయాంజల్

ఈనెల 13,14వ తేదీల్లో బిఎమ్మార్ సార్థా కన్వెన్షన్ హాల్ మన్నెగూడలో నిర్వహించనున్న టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆహ్వాన సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఈ.గాలయ్య పిలుపునిచ్చారు. బుధవారం ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, కోశాధికారి బింగి రాములయ్య, జిల్లా అధ్యక్షుడు గోపాల్ నాయక్‌లతో కలిసి తుర్కయాంజల్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగం పట్ల అవలంబిస్తున్న విధానాలను, పేద, బడుగు బలహీన వర్గాలకు నాణ్యమైన విద్య అందాలంటే తీసుకోవాల్సిన మార్గాలను సూచిస్తామని తెలిపారు. రాష్ట్ర మహాసభలకు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కేరళ మాజీ మంత్రి కె.కె శైలజ టీచర్ ప్రారంభం ఉపన్యాసం చేయనున్నారని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలోని స్థానిక శాసనసభ్యులు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, మున్సిపాలిటీ చైర్ పర్సన్‌లు పాల్గొననున్నారని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కల్పన, జిల్లా కోశాధికారి జగన్నాథ్ శర్మ, జిల్లా కార్యదర్శులు కిషన్ చౌహాన్, బుగ్గ రాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు సుగంధ, జిల్లా కమిటీ సభ్యులు రాములయ్య, ఆంజనేయులు, బండి అనిల్ కూమార్, సీఐటీయూ నాయకులు కిషన్ పాల్గొన్నారు.

సరూర్‌నగర్‌లో వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

సరూర్‌నగర్: టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సరూర్‌నగర్ యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు రామావత్ తావూరియా నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం సరూర్‌నగర్‌లో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) రాష్ట్ర 5వ మహాసభలకు ఆహ్వానిస్తూ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, అధికారులు, విద్యార్థులు మహాసభలకు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. అనంతరం వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు నూతన సంవత్సరం 2023 డైరీ, క్యాలెండర్‌లను అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ , జిల్లా కార్యదర్శులు గణేష్ కుమార్, పాండురంగారెడ్డి పాల్గొన్నారు.

వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు



నవతెలంగాణ-సంతోష్‌నగర్

ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న అని వీఆర్పీఎస్ అధ్యక్షులు గుంజి సంతోష్ కుమార్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ తమ్మిశెట్టి శివకృష్ణ అన్నారు. బుధవారం వీఆర్పీఎస్ ఆధ్వర్యంలో అడిక్‌మెట్, ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన ఓబన్న జయంతి వేడుకల్లో వారు పాల్గొన్నారు. అనంతరం వీఆర్పీఎస్ ప్రధాన కార్యాలయంలో జయంతి వేడుకల్లో భాగంగా ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి మాట్లాడారు. వడ్డే ఓబన్న గొప్ప స్వాతంత్ర్యం సమరయోధుడని, 18వ శతాబ్దంలోనే బ్రిటిష్ వారిపై పోరాటం చేసిన ఘనత ఆయనకు దక్కిందని కొనియాడారు. మొదటిసారిగా ఉస్మానియా యూనివర్సిటీలో ఓబన్న జయంతి ఉత్సవాలు నిర్వహించినట్టు తెలిపారు. కార్యక్రమంలో బత్తుల ఉపేంద్ర, కుంచపు శ్రీను, దండుగుల వెంకటేష్, వల్లెపు రమేష్, దండుగుల సంజయ్, దండుగుల శంకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఓబన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై నెలకొల్పాలి

హయత్‌నగర్: స్వాతంత్ర్య సమర యుద్ధ వీరుడు వడ్డే ఓబన్న 216వ జయంతి వేడుకలను రంగారెడ్డి జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడు ఎత్తిరీ భీమయ్య ఆధ్వర్యంలో హయత్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ సైరా నరసింహారెడ్డికి అనుచరుడిగా దేశం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, శత్రుమూకలను గడగడలాడించిన యుద్ధ వీరుడు వడ్డే ఓబన్న అని కొనియాడారు. ఆయన జయంతి, వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం జరపాలని, ఓబన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై నెలకొల్పాలని కోరారు. కార్యక్రమంలో పాల్, మోకాసు మారి, మోకాసు, భీమయ్య, నాగరాజు, ఎత్తరి గిరి, రాపాని రవి, సురేష్, పిట్ల లక్ష్మణ్ రాజు, అరుణ్, సోము, వల్లపు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

మన్సూరాబాద్‌లో

వడ్డెర వృత్తిదారులకు బడ్జెట్‌లో రూ.3 వేల కోట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విష్ణుక్ డిమాండ్ చేశారు. మన్సురాబాద్‌లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద వడ్డె ఓబన్న 216వ జయంతి నిర్వహించారు. వడ్డెర వృత్తిదారులు సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారన్నారు. వడ్డెరలకు వడ్డెర బంధు వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కుంచం.బిక్షమయ్య, గోగుల.రాజు, కొరదల.శ్రీను, జిల్లా నాయకులు బొంత.దశరథ, గండికోట.భీమరాజు, బొంత.రామమూర్తి, నాయకులు బొంత.ఉప్పలయ్య, గోగుల.





సైదులు, పల్లపు.కృష్ణంరాజు, పల్లపు.కృష్ణ, గుంజె.బాలరాజు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ ఎన్‌ఎఫ్‌సీ నగర్ చౌరస్తాలో

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎన్‌ఎఫ్‌సీ నగర్ చౌరస్తాలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలను వడ్డెర కుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు శివరాత్రి వెంకటేష్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం ప్రధాన కార్యదర్శి ఓర్సు బిక్షమయ్య, ఉపాధ్యక్షులు మ్యాగాని నరసింగరావు, మాజీ అధ్యక్షులు బోదాసు వెంకటేష్, సభ్యులు మహేష్, శ్రీకాంత్, రంజిత్, సత్తయ్య, మైసయ్య, ప్రసాద్, గురువయ్య, బాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

గొలుసు దొంగిలించిన వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

మహిళ మెడలో నుండి గొలుసు దొంగతానికి పాల్పడిన ఓ దొంగ కటకటాల పాలైన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ సందర్భంగా బుధవారం కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో కూకట్‌పల్లి సీఐ నర్సింగ్‌రావుతో కలిసి కూకట్‌పల్లి ఏసీపీ చంద్రశేఖర్ వివరాలు వెల్లడించారు. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన సరోజ్ కుమార్ పాత్రో(29) బతుకుదెరువు కొరకు నగరానికి వచ్చి బాలానగర్‌లోని ఓ పరిశ్రమలో పనిచేస్తూ ఫతేనగర్‌లో నివాసం ఉంటున్నాడు. సొంత అవసరాల కోసం అప్పులు చేసిన సరోజ్‌కుమార్, వాటిని తీర్చేందుకు సులభంగా డబ్బులు సంపాదించాలని గొలుసు దొంగతనానికి పథకం పన్నాడు. ఈనెల 4వ తేదీన మూసాపేటలో నడుచుకుంటూ వెళ్తున్న జయలక్ష్మి అనే మహిళ మెడలో నుండి బంగారు గొలుసు తెంపుకుని పరారవ్వడంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు, సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులకు బంగారు గొలుసు విక్రయించటానికి ప్రయత్నిస్తూ నిందితుడు పట్టుబడ్డాడు. అతడిని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారించడంతో తాను చేసిన నేరాన్ని అంగీకరించాడని ఏసీపీ చంద్రశేఖర్ తెలిపారు.

పీఆర్‌టియూటీఎస్ క్యాలండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-శామీర్‌పేట

పీఆర్‌టీయూ టీఎస్ శామీర్‌పేట మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం పీఆర్‌టీయూ టీఎస్ 2023 క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూ టీఎస్ క్యాలండర్‌ను ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల శాఖ ప్రధానకార్యదర్శి మురళీధర్‌గౌడ్ మాట్లాడుతూ రాబోవు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ టీఎస్ సంఘం అధికారిక అభ్యర్థి గుర్రం చెన్నకేశవ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్ర బాధ్యులు శేఖర్ రెడ్డి, రాజేందర్, జిల్లా బాధ్యులు ఆకుల సత్యం, మండల భాద్యులు మహేష్,రవీంద్రచారి, సంజీవ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ నూతన భవనం పరిశీలన

పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్



నవతెలంగాణ-కంటోన్మెంట్

జంట నగరాల్లో నాలుగు పోలీస్ స్టేషన్ల నూతన భవనాలను త్వరలో ప్రారంభిస్తున్నట్టు రాష్ట్ర పోలీసు హౌజింగ్ కార్పొరేషన్ చైర్మెన్ కోలేటి దామోదర గుప్తా తెలిపారు. వీటిలో బోయినపల్లి పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని వారం రోజుల్లో ప్రారంభించనున్నట్టు చెప్పారు. బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో శాంతిభద్రతల నిర్వహణపై పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి సారించారని, అందుకే దేశంలోనే తెలంగాణ పోలీసు శాఖకు విశిష్ట స్థానం వచ్చిందని తెలిపారు. జంటనగరాల్లో 19 పోలీస్ స్టేషన్లకు నూతన భవనాలు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు నిర్మించాలని నిర్ణయించామని, ఇప్పటికే 10 పోలీసు స్టేషన్ భవనాలు ప్రారంభించినట్టు ఆయన పేర్కొన్నారు. మరో 9 స్టేషన్ల భవనాల నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయని దామోదరగుప్తా వెల్లడించారు. బోయినపల్లి పోలీసు స్టేషన్ భవన ప్రారంభోత్సవం మరో వారం రోజుల్లో జరుగుతుందని, బేగంబజార్, షాహినాయత్ గంజ్, సైదాబాద్ పోలీస్ స్టేషన్ భవనాలను రెండు నెలల్లో ప్రారంభించనున్నట్టు తెలిపారు. కాగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, పోలీసు కుటుంబాలకు ఆయన సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఉత్తర మండల అదనపు డీసీపీ యోగేష్ గౌతమ్, కె.బోయిన్‌పల్లి ఇన్స్‌పెక్టర్ రవి కుమార్, క్రైమ్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ ఎస్.ఐలు యుగేందర్, రాజు, నాగేంద్రబాబు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం కంటోన్మెంట్ పాలకమండలి మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. ప్రారంభోత్సవ ఏర్పాట్లకు తన వంతు సహకారం అందిస్తానని పోలీసు అధికారులకు చెప్పారు.

అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలి

- గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని, ఈ విషయంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో తమకు అప్పగించి విధులను నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి అభిషేక్ అగస్త్య అన్నారు.

బుధవారం శామీర్‌పేట్ కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్‌తో కలిసి గణతంత్ర దినోత్సవ వేడుకలపై జిల్లాలోని ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ రిపబ్లిక్ డే (గణతంత్ర) దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అందరూ అధికారులు సిద్ధంగా ఉండాలని తెలిపారు. అలాగే శామీర్‌పేట్‌లోని జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణను పరిశీలించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించనున్నందున అందుకు అనుగుణంగా వేదిక, బ్యారికేడ్లు, కలెక్టరేట్ బయటికి, లోపలికి వెళ్ళేదారిని ఇబ్బందులు లేకుండా బాగుచేయించాలని అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు వచ్చే అతిథికి పోలీస్ గౌరవ వందనంతోపాటు బందోబస్తు తదితర వివరాలను అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య వివరించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను మొత్తం మీద అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన పనులను పూర్తి చేసేలా, వేడుకలు విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో పేట్ బషీర్‌బాగ్ ఏసీపీ రామలింగరాజు, కలెక్టరేట్ ఏవో వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, ఆయా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భావనాఋషి కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ, పద్మశాలి టౌన్షిప్ కాప్రా, మాజీ సభ్యుడు

నోముల రామలింగం సేవలు మరువలేనివని



నవతెలంగాణ-కాప్రా

శ్రీ భావనరుషి కోఆపరేటీవ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ అభివృద్ధి కోసం నోముల రామలింగం చేసిన సేవలు మరువలేనివని సొసైటీ అధ్యక్షుడు సీత ఆంజనేయులు తెలియజేసారు. సొసైటీ మాజీ కార్యవర్గ కమిటీ సభ్యులు నోముల రామలింగం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం నవారి కుటుంబ సభ్యులు నిర్వహించిన సంతాపసభలో సొసైటీ కార్యవర్గ సభ్యులతో కలసి సీతాంజనేయులు పాల్గొని రామలింగం చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ల అర్పించారు. ఈ సందర్భంగా సీతాంజనేయులు మాట్లాడుతూ సొసైటీ కార్యవర్గ కమిటీ సభ్యుడుగా నోముల రామలింగం ఎనలేని కృషిచేశారని, రామలింగం చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు అతినగరం సుదేష్, కార్యదర్శి వున్నరమేష్, కోశాధికారి అవ్వారు రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు విడెం సుదర్శన్, గుర్రం విశ్వేశ్వరావు, బావండ్ల శివలీల, గజం మల్లీశ్వరి నివాళ్ల అర్పించారు.

అంగన్వాడి పాఠశాలకు రైస్ కుక్కర్లు పంపిణీ



నవతెలంగాణ-కాప్రా

విబిజి ఫౌండేషన్ వనిత విభాగ్ ఆధ్వర్యంలో మల్లాపూర్, హెచ్‌బి కాలనీ డివిజన్లకు చెందిన 27 అంగన్వాడి కేంద్రాలకు ఐదు లీటర్ల పప్పు కుక్కర్లను పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, మీర్పేట్ హెచ్బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... అంగన్వాడి సెంటర్లకు బాలామృతం గుడ్లు, పౌశికాహారాన్ని ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు. అంగన్వాడి కేంద్రాలు అందజేస్తున్న పౌష్టికాహారం పై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా రైస్ కుక్కర్లు అంగన్వాడి కేంద్రాలకు ఇవ్వడానికి ముందుకు వచ్చిన విబిజి ఫౌండేషన్కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విబిజి ఫౌండేషన్ ప్రతినిధులు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం తల్లారి భారతి, రామకృష్ణలు కూలి పనులు చేసుకుంటూ గాజులరామారం సమీపంలోని దేవేందర్ నగర్‌లో నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు కుమారులు. మంగళవారం నాడు ఉదయం భర్త రామకృష్ణ, చిన్న కుమారుడు పనిపై బయటకు వెళ్లారని, తాను పనికి వెళ్లానని తల్లి భారతి పోలీసులకు తెలిపింది. వీరి పెద్ద కుమారుడు తల్లారి శ్రీకాంత్ (24) ఏ పని చేయకుండా ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఇంట్లో ఎవరు లేని సమయం చూసి సాయంత్రం ఐదు గంటల సమయంలో ఇంట్లో బెడ్ రూమ్‌లోకి వెళ్లి చీరతో ఫ్యాన్ ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడ్డాడు. సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో ఇంటికి చేరుకున్న తల్లిదండ్రులు, తమ్ముడు తలుపు గడియ వేసింది చూసి తలుపు ఎంతకు తీయకపోవడంతో అనుమానం వచ్చి గొళ్ళెం పగలగొట్టారు. లోపటికి వెళ్లి చూసేసరికి ఫ్యాన్‌కు వేలాడేది చూసి కుప్ప కూలిపోయారు. పోలీసులకు సమాచారం అందించారు. మద్యానికి బానిసై మతిస్థిమితం సరిగా లేదని తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుకు జన్మదిన శుభాకాంక్షలు



నవతెలంగాణ-మేడ్చల్

మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ అరిఫ్ మైనంపల్లి హన్మంత్‌రావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆరిఫ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు ప్రజల మనిషి అని, నిత్యం ప్రజల బాగుకోసం ప్రజాసేవలో కొనసాగుతున్నారని అన్నారు. భవిష్యత్తు రాజకీయాలలో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలన్నారు.

పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

బీఆర్ఎస్ యువ నాయకులు కొలుకుల జైహింద్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి సీసాల బస్తీలో వేస్తున్న సీసీ రోడ్డు పనులు నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని బీఆర్ఎస్ డివిజన్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్ అధికారులకు, వర్క్ ఇన్‌స్పెక్టర్లకు సూచించారు. ఈ మేరకు బుధవారం గాజులరామారం సర్కిల్ డీఈ రూపాదేవితో కలిసి పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, నాయకులు ఆజం రామరాజు, హాజీ, రాఘ వేంద్ర, శీను, బాలు తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయం

ప్రభుత్వ విప్ గాంధీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసినగర్ కాలనీలో ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ సీడీపీ ఫండ్స్ మరియు కాలనీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 3,70,000 రూపాయల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, రోజాదేవి రంగరావు, జగద్గిరిగుట్ట సీఐ సైదులు, ఎస్సై శ్రీకాంత్‌లతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుకు తులసీనగర్ కాలనీవాసులు ముందుకు రావడం చాలా అభినందనీయమని, స్ఫూర్తిదాయకమని, ఇతర బస్తీ, కాలనీవాసులకు ఆదర్శంగా నిలిచారని ప్రభుత్వ విప్ గాంధీ కొనియాడారు. అవసరమైతే అదనపు కెమెరాలు ఏర్పాటు చేసుకోవడానికి తన వంతు ఆర్థిక సహాయం చేస్తానని, దూరదృష్టితో బస్తీలలో కూడా భద్రత, ప్రజల రక్షణ ధ్యేయంగా ఈరోజు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు చొరవ తీసుకోవడం చాలా గొప్ప విషయం అని, శాంతిభద్రతలు కాపాడటానికి పోలీస్ అధికారులు ఎంతగానో కృషిచేస్తున్నారని, సీసీ కెమెరాల ఏర్పాటుపై కాలనీవాసులకు విస్తృత ప్రచారంతో అవగాహన కల్పిస్తున్నారని, ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాల వలన కేసుల పరిష్కారం సులువు అవుతుందని, నేరశోధన, నేర నివారణకు ఎంతో తోడ్పడతాయన్నారు. కావున అన్ని కాలనీ వాసులు ముందుకు వచ్చి తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు తనవంతు కృషిగా ఎమ్మెల్యే ఫండ్ (సీడీపీ) ద్వారా 1 కోటి రూపాయలు కేటాయించడం జరిగిందని ప్రభుత్వ విప్, మహిళల, ప్రజల రక్షణకు, దొంగతనాలు అరికట్టడానికి సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయని, 24 గంటల పాటు నిరంతరం పనిచేసే నిఘా నేత్రాలను ప్రతి కాలనీ, బస్తీలో ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి కాలనీలో, బస్తీలో ఇలాంటి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంవలన దొంగతనాలు, నేరాలు జరిగినపుడు పోలీసులకు నేరస్తులను గుర్తించడంలో మరియు కీలక సమయంలో సాక్ష్యంగా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాశీనాథ్ యాదవ్, మోజేశ్ తులసి నగర్ కాలనీవాసులు రామకృష్ణ , చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, సుకుమార్, ప్రశాంత్, నరేష్, సత్యనారాయణ, రాజు మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయు అఖిలభారత మహాసభల జెండా ఆవిష్కరణ



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జనవరి 18 నుండి 22వ తేదీ వరకు బెంగుళూరులో నిర్వహించనున్న సీఐటీయూ అఖిలభారత 17వ మహాసభలను జయప్రదం చేయాలని ఆకాంక్షిస్తూ సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్‌నగర్ శుభం హోటల్ దగ్గర జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కే.బీరప్ప, జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్య మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, కార్మిక చట్టాల సవరణ చేస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చూసే ప్రక్రియ బీజేపీ ప్రభుత్వం ప్రారంభించిందని, దీనిని దేశంలో ఉన్నటువంటి అన్ని రకాల, అన్ని రంగాల కార్మికులు ఏకమై ప్రతిఘటించాలని, అదే సందర్భంలో కార్మిక చట్టాల సవరణ పేరుతో నాలుగు లేబర్ కోడ్‌లుగా అమలు చేయాలని కేంద్ర బీజేపీ ప్రభుత్వం చూస్తుందన్నారు. అలాగే కార్మిక చట్టాలను భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో 40 శాతం మంది కార్మికులు అసంఘటిత రంగంలో పనిచేస్తున్న వారికి ఎలాంటి హక్కులు, చట్టాలు లేక తీవ్రమైన అణచివేతకు గురవుతున్నారని, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంవత్సరానికి కనీసం 150 రోజులు పని కల్పించాలని, సమగ్ర చట్టం చేయాలని ఈఎస్ఐ, పీఎఫ్, పెన్షన్ సౌకర్యం లాంటివి కల్పించాలని అన్నారు. పారిశ్రామిక రంగంలో ఔట్సోర్సింగ్, రాష్ట్రవ్యాప్త రంగాలలో పనిచేస్తున్న వారందరికీ కనీస వేతనం రూ.26000/-లు అమలు చేయాలని అన్నారు. సీఐటీయూ జాతీయ మహాసభలలో దేశంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, రానున్న కాలంలో సమస్యల పరిష్కారానికి రూపకల్పన చేసి పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్, కరుణాకర్, మల్లారెడ్డి, శ్రీశైలం, కనకయ్య వీరేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కబ్జాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదు

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లిలోని ఖాజాకుంట చెరువు వద్ద ఎవరో ఆక్రమణదారులు మట్టి పోసి ఫెన్సింగ్ తొలగించి కబ్జాకు పూనుకుంటున్నారన్న స్థానికుల ఫిర్యాదు మేరకు, ఆ ప్రాంతాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో కబ్జాకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని, ఎవరైనా సరే పట్టుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని తీవ్ర హెచ్చరికలు జారీచేశారు. తనతోపాటు ఉన్న ఉపకమిషనర్ రవీందర్, తహశీల్దార్ గోవర్ధన్‌లకు కబ్జాలకు పాల్పడుతున్నవారిని గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో చెరువులు సుందరీకరించి ఎస్టీపి ప్లాంట్‌లు నిర్మిస్తుంటే ఈవిధంగా కబ్జాదారులు వారు ఇష్టానికి మట్టి పోస్తుంటే చూస్తూ ఊరుకోమని అన్నారు. అలాగే పూడ్చిన మట్టిని తొలగించి వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. 8 ఎకరాల 17 కుంటల కాజకుంట చెరువును అభివృద్ధిపరిచి జీహెచ్ఎంసీకి స్వాధీనపరిచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఇంజినీరింగ్ అధికారి గోవర్ధన్, టౌన్‌ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

నేడు గాంధీనగర్‌లో 17వ రక్తదాన శిబిరం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

స్వామి వివేకానంద 160వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం రంగారెడ్డి నగర్ డివిజన్. పరిధి గాంధీనగర్‌లోని మహాత్మా గాంధీ కమ్యూనిటీ హాల్లో 17వ రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జల్దా లక్ష్మీనాథ్ బుధవారం ప్రకటనలో తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ జీడిమెట్ల (హైదరాబాద్) మల్లారెడ్డి హాస్పిటల్ సూరారం సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరం కొనసాగుతుందని ఉచిత కీళ్ల నొప్పుల కార్డియాక్ సాధారణ షుగర్ వ్యాధిగ్రస్తులకి సంబంధించిన వైద్యనిపుణులచే పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఉత్సాహవంతులైన యువకులు రక్తదాన శిబిరంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ శిబిరం ఉదయం 10గంటల నుండి కొనసాగుతుందని, ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద, కార్పొరేటర్ బి.విజయశేఖర్‌గౌడ్ హాజరై ప్రారంభిస్తారని నిర్వాహకులు తెలిపారు.

ప్రతినెల నాలుగైదు చోట్ల అన్నదాన కార్యక్రమాలు

టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ముజీబ్

నేడు నీలోఫర్ ఆస్పత్రిలో అన్నదాన కార్యక్రమం



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మెన్ సేవరత్నా, సేవాభూషణ్, ప్రజారత్న డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో బుధవారం ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రిలో సుమారు 600 మంది నిరుపేద రోగుల బంధువులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇక నుంచి ప్రతి నెల సుమారు నాలుగైదు చోట్ల అన్నదాన కార్యక్రమాలు చేయాలని నిర్ణయించారు. నేడు నీలోఫర్, 12న ప్రసూతి ఆస్పత్రి సుల్తాన్ బజార్‌లో పేదలకు అన్నదాన కార్యక్రమం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షుడు కె.ఆర్.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు కుర్రాడి శ్రీనివాస్, ఈసీ మెంబర్ బి.శంకర్, ఏపీఆర్వో మహమ్మద్ వహీద్, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి యూనియన్ సభ్యులు బి. శివకుమార్, చంద్రశేఖర్, శాస్త్రి పాల్గొన్నారు.

మినీ ఫంక్షన్ హాల్‌కు స్థలం కేటాయించాలని వినతి

నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని రాజబొల్లారం గ్రామ పంచాయతీ సర్వే నంబర్ 38లో ఉన్న 13గుంటల ప్రభుత్వ భూమిని మినీ ఫంక్షన్ హాల్ కేటాయించాలని కోరుతూ సర్పంచ్ మేకల బాయమ్మ రాములు,పాలక వర్గ సభ్యులు, గ్రామస్తులు బుధవారం పంచాయతీ కార్యదర్శి రవీందర్ రెడ్డికి పత్రం అందజేశారు. ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతుందని గతంలో మండల రెవెన్యూ అధికారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్, వెంకట్, రమేష్, పాషా, నర్సింహా, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

వివాహిత అదృశ్యమైన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కెవిన్ బాష, సౌందర్య(26) భార్యాభర్తలు. ఇటీవలే ప్రేమ వివాహం చేసుకొని నగరంలోని ఆల్విన్ కాలనీ, ఫేస్ 2, ధరణి నగర్‌లో నివాసం ఉంటున్నారు. కెవిన్ బాష మ్యూజిక్ టీచర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇదిలా ఉండగా భార్య సౌందర్య తన కుటుంబ సభ్యులు గుర్తుకువస్తున్నారని పదే పదే తన వద్ద చెప్తుండేదని పోలీసులకు వివరించాడు. మంగళవారం సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలోని బయటకు వెళుతున్నానని చెప్పి వెళ్లి తిరిగి రాలేదని, పోలీస్ స్టేషన్లో బుధవారం ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

పేద ప్రజల పక్షపాతి కేసీఆర్

- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్‌రెడ్డి
- ఆసరా పెన్షన్ కార్డుల పంపిణీ



నవతెలంగాణ-హస్తినాపురం

దేశంలో ఎక్కడాలేనన్ని సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు పరుస్తున్న పేదల పక్షపాతిగా ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయం గొప్పదని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని అర్హులైన 302 మందికి ప్రభుత్వం కొత్తగా జారీ చేసిన ఆసరా పెన్షన్ గుర్తింపు కార్డులను క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో వృద్ధులు, వితంతువులకు రూ.200, వికలాంగులకు, రూ.500 పెన్షన్ ఉండగా, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆసరా పెన్షన్ల పేరుతో వృద్ధులు, వితంతువులకు రూ.2016, వికలాంగులకు రూ.3016 ఇస్తున్నారని చెప్పారు. అంతేకాకుండా 65 ఏండ్లుగా ఉన్న వయోపరిమితిని 57కి కుదించడమే కాకుండా గత ఆగస్టు 15 నుండి రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 10 లక్షల మంది అర్హులకు ప్రభుత్వం పెన్షన్‌లను మంజూరు చేసిందని చెప్పారు. గతంలో పెన్షన్ డబ్బుల కోసం లబ్ధిదారులు పలు రకాలుగా ఇబ్బందులు పడేవారని, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని, నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. పేదలు సంతోషంగా ఉండాలి, గొప్పగా బతకాలి అనేది ప్రభుత్వ ఉద్దేశం అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్, ఎల్బీనగర్ సర్కిల్ కమిషనర్ సురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఆందోజ్ సత్యంచారి, గజ్జల మధుసూదన్ రెడ్డి, ఆర్. శ్రీనివాస్ నాయక్, జి.చంద్రశేఖర్ రెడ్డి, ఆదిలక్ష్మి, సొంటి చంద్రశేఖర్ రెడ్డి, చీర శ్రీనివాస్, తిలక్, సీఈఓ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీతోనే బహుజనులకు రాజ్యాధికారం

- బడంగ్‌పేట్‌లో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ అధికారంలోకి వస్తేనే బహుజనులకు రాజ్యాధికారం వస్తుందని మహేశ్వరం నియోజకవర్గ బీఎస్పీ పార్టీ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్ మహరాజ్ అన్నారు. బుధవారం బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ గ్రామంలోని మున్సిపల్ క్రీడా మైదానంలో మహేశ్వరం నియోజకవర్గ మహిళా కన్వీనర్ ఇందుమతి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 15న బీఎస్పీ పార్టీ జాతీయ అధ్యక్షులు మాయావతి జన్మదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ముగ్గుల పోటీలు నిర్వహించటం జరిగిందన్నారు. బహుజన రాజ్యం వస్తే ప్రతి బిడ్డకు ఉచిత విద్య, ప్రజలందరికీ ఉచిత వైద్యం పేద కుటుంబాలకు ఒక్క ఎకరా భూమిని ఇచ్చి మహిళా పేర మీద రిజిస్ట్రేషన్ చేయిస్తుందన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో పూర్తిగా మద్యపాన నిషేధం అమలు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ బీఎస్పీ పార్టీ అధ్యక్షుడు చెరుకూరి శ్రీకాంత్, బడంగ్‌పేట్ సెక్టార్ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, పర్యవేక్షకులు మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భాగ్యరాజ్, సీనియర్ నాయకులు జంగిలి ఇందిర, ధృహిన్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



నవతెలంగాణ-సరూర్‌నగర్

ప్రజలకు ఆపద కాలంలో ఆపద్బాంధవునిగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షులు లోకసాని కొండల్ రెడ్డి అన్నారు. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సహకారంతో సరూర్‌నగర్ డివిజన్ వెంకటేశ్వర కాలనీకి చెందిన నరసింహ మూర్తికి రూ.60వేలు, లక్ష్మమ్మకు రూ.60వేలు, నవీన్‌కుమార్‌కు రూ.37,500 చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బేర బాలకిషన్, డివిజన్ అధ్యక్షులు బోయిని మహేందర్ యాదవ్, వత్తుపల్లి శ్రీనివాస్, ప్రత్యూష్, మధునాగుల మహేందర్, రిషి, కడారి రాజు యాదవ్, ఫయాజ్ అలీ, మాణిక్ సాయి, చోటు, మొగిళ్ల మల్లేష్, రాకేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను విజయవంతం చేద్దాం



నవతెలంగాణ-సరూర్‌నగర్

ఆర్కేపురంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద శర్మ అన్నారు. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఆర్కేపురం డివిజన్ ముఖ్యనాయకుల సమావేశం నగేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కంటి వెలుగు ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభమవుతుందని అన్నారు. డివిజన్‌లోని నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గోడుగు శ్రీనివాస్, సాజిద్, కొండ్ర శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, కంచర్ల శేఖర్, శ్రీరాములు, పెంబర్తి శ్రీనివాస్, శ్యామ్ గుప్తా, దుబ్బాక శేఖర్, పటేల్, అన్నపూర్ణ, బుజ్జిబాయ్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణించే శక్తి, యుక్తి మహిళల సొంతం: అందెల శ్రీరాములు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించటం జరుగుతుందని వారి శక్తి ఎంతో ఉన్నతమైనదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. బుధవారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్‌గుల్‌లో 9వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రంగవల్లుల పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించే శక్తి ఒక్క మహిళలకే ఉందన్నారు. ఇంటి అందం తెచ్చే రంగవల్లులను తీర్చిదిద్ది లక్ష్మీదేవికి స్వాగతం పలుకుతారని చెప్పారు. ఓపిక, సహనం, ఓర్పు అన్ని భరించే భూమాతకు ఉన్న శక్తి యుక్తి ఆడపడుచుల సొంతమని కొనియాడారు. కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డి, గూడెపు ఇంద్రసేన, కిసాన్ మోర్చా నాయకులు ఏనుగు రాంరెడ్డి, సీనియర్ నాయకులు మర్రి అంజిరెడ్డి, ఏనుగు రాంరెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, సహకార బ్యాంక్ డైరెక్టర్లు తోట ప్రతాపరెడ్డి, భాగ్యనగర్ మాజీ చైర్మె పుల్లారెడ్డి, సీనియర్ నాయకులు. నిమ్మల రవికాంత్ గౌడ్, నర్సింగ్ యాదవ్, మంత్రి మహేష్ ముదిరాజ్, అరవింద్ రెడ్డి, సంతోష్ రెడ్డి, పాలబాయి అశోక్, మంత్రి అశోక్, పాల్ బాయ్ లక్ష్మణ్, బంగారి బాలకృష్ణ, నిమ్మల విక్రమ్ గౌడ్, సోను యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి పూర్వవైభవం తేవాలి

- జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



నవతెలంగాణ-బోడుప్పల్

తెలుగుదేశం పార్టీకి తెలంగాణ రాష్ట్రంలో పూర్వవైభవం తీసుకువచ్చేందుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. మేడ్చల్ జిల్లా మల్కాజిగిరి పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు కందికంటి అశోక్ గౌడ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు కూతాడి నరసింహ నేతృత్వంలో జిల్లా నేతలు కలిసి నారా లోకేష్ చేపట్టే పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. రాబోయే ఎన్నికలలో తెలంగాణలో టీడీపీ తన పునర్వైభవం తీసుకువచ్చేలా ఇప్పటి నుంచే కృషి చేయాలని కోరారు.

విద్యార్థులకు హెల్మెట్లు పంపిణీ



నవతెలంగాణ-సంతోష్‌నగర్

ఆరాధనా జైన్, మేనేజర్ రాజేష్ ట్రాక్సీ సొసైటీ ఆధ్వర్యంలో స్కూల్ కరస్పాండెంట్ సత్య ప్రకాష్ యాదవ్ 100 హెల్మెట్‌లు విద్యార్థులకు పంపిణీ చేశారు. సైదాబాద్ సీఐ సుబ్బిరాం రెడ్డి, మీర్ చౌక్ ట్రాఫిక్ సీఐ ప్రమోద్ కుమార్ పోలీస్ స్టేషన్‌కు విచ్చేసిన సైదాబాద్ డివిజన్ పరిధిలోని లీడ్ ఇండియా స్కూల్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులకు కార్పొరేటర్లు కొత్త కాపు అరుణ రవీందర్ రెడ్డి, జంగం శ్వేత మధుకర్ రెడ్డి పోలీసు అధికారులు అవగాహన కల్పించారు. పోలీస్‌ల విధుల గురించి తెలుసుకోవడానికి వచ్చిన విద్యార్థులకు పోలీసులు పోలీస్ స్టేషన్లో ఎవరు ఉంటారు. వారు ఏ విధంగా విధులు నిర్వహిస్తారు. ఆపద కలిగినప్పుడు పోలీసులను ఏ విధంగా ఫిర్యాదు చేయాలి పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు క్రమశిక్షణ తో మెలగాలని, పెద్దల పట్ల గౌరవం కలిగి ఉండాలని, ఉన్నత విద్యాభ్యాసంతో మంచి భవిష్యత్తు ఏర్పాటు చేసుకోవాలని చెడు అలవాట్లకు పిల్లలను దూరంగా ఉండాలని పోలీసులు విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కుర్మగూడ మాజీ కార్పొరేటర్ సహదేవ్ యాదవ్, విద్యార్థులు నాయకులు పెద్దలు అభిమానులు ప్రధానోపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ మున్సిపాలిటీ బాలాజీనగర్ నివాసి సామల కృష్ణ గుండె పోటుతో మృతి చెందడంతో వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్. కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ కుతాడి రవీందర్, సామల ముత్యాలు, పిట్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-ఘట్‌కేసర్



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నూతన ఇన్‌చార్జిగా నియమితులైన మాణిక్ రావు ఠాక్రే హైదరాబాద్‌కు చేరుకున్న సందర్భంగా శంషాబాద్ విమానాశ్రయంలో ఆయనకు ఘన స్వాగతం పలికిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి.

-నవతెలంగాణ, బడంగ్‌పేట్

'స్వయం ఉపాధితో యువత రాణించాలి'



నవతెలంగాణ-సంతోష్‌నగర్

ఉద్యోగుల కోసం నిరీక్షించకుండా స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని రాణించాలని మేనేజింగ్ డైరెక్టర్ ఔరంగజేబ్ మహ్మద్ ఖాన్ అన్నారు. యాకుత్‌పురా నియోజకవర్గ కాంచన్‌బాగ్ డివిజన్ ఓవైసీ చౌరస్తా పరిధిలోని ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన స్నాక్స్ 51 రెయిన్‌బోఐస్ క్రీమ్‌ను ఔరంగజేబ్ మహ్మద్ ఖాన్, ఆలంగీర్ మహ్మద్ ఖాన్, ఖానా నయ్యిం ఉద్దీన్ నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన వెరైటీలను అందించి ప్రజల మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో స్థానికులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీఐ రక్షక్ 2023 క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సంతోష్‌నగర్

రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ గుగులోత్ శంకర్ నాయక్ ఆర్టీఐ రక్షక్ 2023వ నూతన సంవత్సర క్యాలెండర్‌ను కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ముఖ్యమైన సెక్షన్లతో కూడిన ఈక్యాలెండర్ అందరికి ఉపయోగకరంగా అవగాహన కల్పించేవిధంగా ఉందని కమిషనర్ అభినందించారు. కార్యక్రమంలో ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్ కుమార్ ఆవనగంటి (ఆర్టీఐ సతీష్), రాష్ట్ర మహిళ శిశు రక్షణ అధ్యక్షురాలు సాత్వికరెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రాపోలు లింగస్వామి, చౌటుప్పల్ మండల అధ్యక్షుడు రోశనగరి యాదయ్య, ప్రధాన కార్యదర్శి జినమోని బుగ్గ రాములు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఉచిత వైద్య సేవలు

- అరుంధతి ఆస్పత్రి కార్యదర్శి మర్రి రాజశేఖర్ రెడ్డి



నవతెలంగాణ- మేడ్చల్ కలెక్టరేట్

జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం అత్యాధునిక వైద్య సదుపాయాలతో ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని అరుంధతి ఆస్పత్రి కార్యదర్శి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 70 మంది జర్నలిస్టులకు గుండె, లివర్, కిడ్నీలకు సంబంధించి 2డి ఎకో, ఈసీజీ, అల్ట్రా స్కానింగ్‌లతో పాటు 20 రకాల పరీక్షలు చేశారు. అనంతరం సంబంధిత వైద్యులు పరీక్షించి తగిన సూచనలు చేశారు. అనంతరం మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విలేకరులు ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలని కోరారు. సామాన్య ప్రజానీకానికి కూడా ఉచిత వైద్య సదుపాయాల కోసం తెలియజేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. జర్నలిస్ట్ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, జిల్లా యూనియన్ కార్యదర్శి వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ విలేకరుల ఆరోగ్య భద్రత విషయంలో ప్రత్యేక చొరవ తీసుకున్న మర్రి రాజశేఖర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు కృష్ణ, రామకృష్ణ, రచ్చ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మురళి, ప్రెస్‌క్లబ్‌ల అధ్యక్ష, కార్యదర్శులు కోటగడ్డ శ్రీనివాస్, హరినాథ్, బాలాజీ, సాయిబాబా, జిల్లా కమిటీ సభ్యులు వెంకట్ రెడ్డి, నాగేంద్ర చారి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

- సందడి చేసిన సీరియల్ నటీమణుల
- బహుమతులు అందజేసిన మాజీ మేయర్



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్‌లోని ఇండోర్ స్టేడియంలో నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు అత్యంత వైభవంగా జరిగాయి. నాచారం, ఉప్పల్, చిల్కానగర్, రామంతాపూర్, హబ్సిగూడ డివిజన్లకు చెందిన మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు. పోటీల్లో గెలిచిన వారికి నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ బహుమతులు ప్రదానం చేశారు. సీరియల్ నటీమణులు శ్వేత, రాగిణి, సుమణ శ్రీ పాల్గొని సందడి చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్, బొంతు శ్రీదేవి, స్టాండింగ్ కౌన్సిల్ మాజీ సభ్యులు గొల్లూరి అంజయ్య, మాజీ కార్పొరేటర్లు మేకల అనల హన్మంత్ రెడ్డి, గంధం జ్యోత్స్న నాగేశ్వర్ రావు, సీనియర్ నాయకులు నందికొండ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన

టీఎన్జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముజీబ్, విక్రమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

నవతెలంగాణ తెలుగు దినపత్రిక నూతన క్యాలెండర్, డైరీని టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్), కార్యదర్శి విక్రమ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు కె.ఆర్.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు కుర్రాడి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి ఖాలీద్ అహ్మద్, ఈసీ మెంబర్లు బి.శంకర్, ముఖీమ్ ఖురేషీ, శ్రీధర్ నాయుడు, పీఆర్వో జాహంగీర్ అలీ, ఏపీఆర్వో మహమ్మద్ వహీద్, సయ్యద్ నవాజ్‌లతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ పత్రికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్నాయని, ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా పత్రికలు వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజాసమస్యలను వెలికితీసి ప్రజలకు న్యాయం జరిగే వరకు నవతెలంగాణ దినపత్రిక నిరంతరం పనిచేయడం అభినందనీయమని ఆయన తెలిపారు.



తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యదర్శిగా నియమితులైన శాంతి కుమారికి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త.

నవతెలంగాణ-నాగోల్



కాప్రాలోని విజయ హైస్కూల్‌లో నూతన సంవత్సర 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కార్పొరేటర్ స్వర రాజ్ శివమణి. కార్యక్రమంలో ఉప్పల్ ముస్లిం మైనారిటీ ప్రెసిడెంట్ ఎం.డీ బద్రుద్దిన్, కాప్రా ప్రయివేట్ పాఠశాలల అధ్యక్షుడు ఎం.డీ షకీల్, సతీష్ రెడ్డి, కొప్పుల కుమార్, కొండల్ గౌడ్, శ్రీకాంత్, పవన్ కుమార్, రాజు వంశరాజ్, పాఠశాల కరస్పాండెంట్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

-నవతెలంగాణ, కాప్రా

జడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సరూర్‌నగర్

రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ డా. తీగల అనితారెడ్డి జన్మదిన వేడుకలు టీకేఆర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు ఎస్కే మహమ్మద్ అనితారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, వివిధ వస్తువులను అందజేశారు. మహమ్మద్ మాట్లాడుతూ ఓవైపు వైద్యురాలుగా, మరోవైపు రాజకీయ నాయకురాలుగా ప్రజల కోసం కృషి చేస్తున్న యువ మహిళ నేత అనిత రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మారోజు రామాచారి, అల్లావుద్దీన్ పటేల్, సుదర్శన్ ముదిరాజ్, శంకర్ మహరాజ్, రాఘవేంద్ర గుప్తా తదితరులు పాల్గొన్నారు.

నందికంటి శ్రావణ్ కుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-కాప్రా

మల్కాజిగిరి సర్కిల్‌లోని మౌలాలి డివిజన్ ఆర్టీసీ కాలనీ గ్రౌండ్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ముగ్గులు వేశారు. ప్రతిభ చూపిన వారికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నంది కంటే శ్రీధర్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కంటెస్టెంట్ కార్పొరేటర్ పోతుల ఉమామహేశ్వరి, రోజా రమణి, ఆశ భాగ్యరాణి, చంద్రకళ, అన్నమ్మ, కవిత, ఫాతిమా, నూర్జ, జ్యోతి, వినోద్ యాదవ్, వంశీ ముదిరాజ్, గుత్తి రామచందర్, నరసింహ, చక్రం ముత్తర్, నర్సింగ్, బాలకృష్ణ, కాలనీవాసులు సాయన్న, వాసు, వేణు, నవీన్ శ్రీకాంత్, మధు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

యువతి అదృశ్యమైన సంఘటన పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బుధవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మామిడి పల్లి గ్రామ పరిధిలో ఉన్న రంగనాయకుల కాలనీలో నివాసం ఉంటున్న మంగమ్మ తండ్రి యాదయ్య కూతురుతో కలిసి నివాసం ఉంటున్నారు. వారి కూతురు కేశిగల్ల మమత(17) ఇంటి వద్దనే ఉంటూ కుటుంబ సభ్యులతో కలిసి జీవనం సాగిస్తున్నారు. ఈనెల 9న ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లిన యువతి సాయంత్రం వరకు ఇంటికి రాకపోవటంతో తల్లి మంగమ్మ పహడి షరీఫ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

అనాథలకు ధ్రువపత్రాలు, ఐడీ కార్డులు ఇవ్వాలి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

2017లో జీవో 124 అనాథలకు ధ్రువీకరణ పత్రం, జీవో 28 ఐడీ కార్డు ఇవ్వాలని జారీ చేసినప్పటికీ కొందరు తహసీల్దార్లు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర అనాథ హక్కుల పరిరక్షణ సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బొక్క వెంకటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం అధికారులు వెంటనే అనాథలకు ధ్రువపత్రాలు జారీ చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా అనాథలతో ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఇటీవల తాను వికారాబాద్ జిల్లా తాండూర్, మహబూబ్‌నగర్ జిల్లా అన్వా డ్, రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ తాసీల్దార్లను కొందరు అనాథలతో కలిసి ధ్రువీకరణ పత్రాలను అడగ్గా ఇప్పటి వరకు ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు జారీ చేయలేదనీ, అలాంటి జీవోలు, రూల్స్ ఉన్నాయన్న సంగతి తమకు తెలియదని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఇదే విషయంపై గతంలో సీసీఎల్ఏ సెక్రెటరీ హైమావతిని కలువగా అన్ని తహసీల్దార్లు, ఆర్డీవో అధికారులు అనాథలకు సర్టిఫికెట్లు ఇస్తున్నారని అబద్దపు సమాధానం చెప్పారన్నారు. మరోసారి సమస్యలపై సీసీఎల్ఏ కార్యాలయానికి వస్తే పోలీసులకు పట్టిస్తానని బెదిరింపులకు గురి చేసార న్నారు. ఆర్డీఓ, తహసీల్దార్, సీసీఎల్ఏ అధికారులు, అనాథల జీవోలపై అవగాహన లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇకపైన సీసీఎల్ఏ సెక్రెటరీ, ఏ ఇతర అధికారులు కానీ అనాథల పట్ల నిర్లక్ష్యపు వైఖరి ప్రదర్శిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అనాథలను ఏకం చేసి సీసీఎల్ఏ కార్యాలయాన్ని ముట్టడించి భారీ ఎత్తున నిరసన తెలుపుతామని హెచ్చరించారు. మహబూబ్ నగర్ జిల్లా అన్వాడ్ తహసీల్దార్‌తో ఫోన్లో మాట్లాడి, రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ తాసీల్దార్ ను డైరెక్ట్ గా కలిసినట్టు తెలిపారు. వారి నిర్లక్ష్యపు ధోరణి వల్లనే ఈ విషయాన్ని సీసీఎల్ఏ డైరెక్టర్, చీఫ్ సెక్రెటరీ దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. ఈ విషయంపై తాను గవర్నర్, సీఎం,, చీఫ్ సెక్రెటరీ, సీసీఎల్ఏ డైరెక్టర్‌లకు వినతి పత్రాలు అందజేశానన్నారు. ఈ వినతి పత్రానికి బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ స్పందించి వెంటనే అనాథల సమస్యలపై సెక్రటేరియట్ రెవిన్యూ డిపార్ట్మెంట్, అన్ని జిల్లా కలెక్టర్లకు, డీజీపీకి అనాథ హక్కులు కాలరాసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయగా చీఫ్ సెక్రెటరీ, సీసీఎల్ఏ డైరెక్టర్‌లు రాష్ట్రంలో ఉన్న అనాథ బాల, బాలికలకు వెంటనే అనాథ సర్టిఫికెట్స్, ఐడీ కార్డులు ఇవ్వాలనీ, వారికి వంశపారపర్యంగా వచ్చిన భూములకు ప్రత్యేక రక్షణ కల్పించాలని తెలంగాణలోని అన్ని జిల్లా కలెక్టర్లకు, తహసీల్దార్లకు, ఆర్డీవో అధికారులు రిమైండర్ ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. అనాథలకు రక్షణ కల్పించాలని డీజీపీ అన్ని జిల్లా ఎస్పీలకు, సీపీలకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ఇకపై తహసీల్దార్లు, ఆర్డీవోలు నిర్లక్ష్యం వహించినా, ఇబ్బందులకు గురి చేసినా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనాథలపై దాడులు, లైంగిక దాడులు పెరుగుతున్నాయన్నారు. కొన్నిచోట్ల అనాథల భూ తగాదాలను కొందరు రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు ల్యాండ్ గ్రాబర్లతో కుమ్మక్కయి అనాథలను జైలు పాలు చేస్తున్నారన్నారు. అనాథల భూమి దగ్గరికి వారు వెళితే రాజకీయ నాయకుల అండదండలతో దాడులు చేయిస్తూ చిత్రహింసలకు గురి చేస్తున్నారన్నారు. ఆర్డీఓ, తహసీల్దార్లు అనాథల దరఖాస్తులు తీసుకోవడం లేదన్నారు.

152 కేంద్రాల్లో కంటి పరీక్షలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈ నెల 18వ తేదీ నుంచి జూన్ 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న తెలంగాణ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఏర్పాటు చేయబోయే కంటి వెలుగు స్క్రీనింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జీహెచ్ఎంసీ ప్రధాన భూమిక పోషిస్తున్నది. ముఖ్యంగా స్క్రీనింగ్‌కు వచ్చే నగర వాసులకు తాగు నీరు, టాయిలెట్, టెంటు, కుర్చీలు ఏర్పాటు చేసేందుకు జీహెచ్ఎంసీ సన్నాహాలు చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అన్ని ఏర్పాట్లు చేయడానికి సిద్ధం చేశారు. జీహెచ్ఎంసీలో క్షేత్ర స్థాయిలో పని చేసే అధికారులు, సిబ్బంది కంటి వెలుగు కార్యక్రమంను నగర వాసులందరూ సద్వినియోగం చేసుకునే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో 91 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో మొత్తం 152 స్క్రీనింగ్ కేంద్రాల ద్వారా 45 లక్షలా 38 వేలా 821 మందికి 100 రోజుల పాటు స్క్రీనింగ్ చేస్తారు. రీడింగ్ సమస్య ఉన్నవారికి వేను వెంటనే పంపిణీ చేశారు. ప్రెస్క్రిప్షన్ ప్రకారంగా కావాల్సిన వారికి కంటి అద్దాలను వారి ఇంటికే పంపించే ఏర్పాటు కూడా చేస్తున్నారు కంటి చికిత్స, మందులు, కంటి అద్దాలను ఉచితంగా అందరికీ పంపిస్తారు.

నేడు జాతీయ యువజన దినోత్సవం

నవతెలంగాణ-అంబర్‌పేట

యువతకు మార్గదర్శి వివేకానంద అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఆయన జన్మదినం జనవరి 12వ తేదీన 10 గంటలకు "జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా గవర్నమెంట్ కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ దోమలగూడలో యువతకు వివేకానందపై క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్టు లయన్ డా.హిప్నో పద్మా కమలాకర్, లయన్ జి.కృష్ణవేణి, లయన్ పి.స్వరూపారాణి తెలిపారు. ఈ కార్యక్రమాలు ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్-ఇండియా, నవభారత, ప్రకతి లైయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు, సర్టిఫికేట్లు, పుస్తకాలు జనవరి 12వ తేదీన అందజేయనున్నట్టు తెలిపారు.

యూనియన్ పోరాటంతోనే జీతాలు పెంపు

నవతెలంగాణ-ఓయూ

ఓయూలో పని చేస్తున్న 382 మంది హాస్టల్స్ అండ్ మెసేజ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని మూడు నెలలుగా ఓయూలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) అధ్వర్యంలో పోరాడితే జీతాలు పెంచారనీ, కార్మికుల సమస్యలను అర్థం చేసుకుని జీతాలు పెంచినందుకు యూనియన్ ప్రెసిడెంట్ టి.మహేందర్ ఆధ్వర్యంలో బుధవారం వీసీ ప్రొ.రవీందర్, రిజిస్టర్ ప్రొ.లక్ష్మీనారాయణ, ఓఎస్‌డీ రెడ్డినాయక్, చీఫ్ వార్డెన్ శ్రీనివాసరావులను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ యూనివర్సిటీలో హాస్టల్ అండ్ మెస్సులలో పని చేస్తున్న 382 మంది కార్మికులు 30 ఏండ్లుగా ఈఎస్ఐ, పీఎఫ్ లేక ఎలాంటి సామాజిక భద్రత లేకుండా బిక్కుబిక్కుమంటూ చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. చాలీచాలని జీతాలతో కనీస వేతనాలు అమలుగాక వెట్టిచాకిరి చేస్తున్నారని తెలిపారు. కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా కనీస వేతనాల చట్టం జీఓ 60 అమలు చేయకుండా అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వాలు కనీస వేతన చట్టం అమలు చేయాలనీ, అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. పేద కార్మికులుగా ఉన్న మెస్సు హాస్టల్లో పని చేస్తున్న 332 మంది కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ కల్పించాలని కోరారు. జీవితాలను పెంచాలని యూనియన్ ఆధ్వర్యంలో దఫాదఫాలుగా ఆందోళన, పోరాటాలు చేసినట్టు తెలిపారు. ఈసీ మెంబర్లను అందరినీ కలిసి కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన చర్చించి ఆందోళన చేయడం ఫలితంగా ఈరోజు ఉస్మానియా యూనివర్సిటీ యాజమాన్యం జీవితాలను పెంచి ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి సీతారాం, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీధర్ రావు, ఉపాధ్యక్షులు పల్ల్య శ్రీనివాస్, లక్ష్మణ్, గౌడ్, బాలు, అనసూయ, శ్యామల, స్వప్న, సహాయ కార్యదర్శి తమ్మిశెట్టి నరేష్, శివ, నాగరాజు, లక్ష్మణ్, నాగరాణి, అంజమ్మ, సుఖన్య, రాణి, నాగ, కోశాధికారి బాలకృష్ణ, నాయకులు లక్ష్మి, మోహెన్, మహేందర్, కె.మోహన్, సుజాత, తిరుపతి, శ్రీను, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

దేశం గర్వించేలా చేస్తా : నిఖత్ జరీన్



- క్రీడకారులు నిఖత్ జరీన్, ప్రణవి చంద్రకు కంట్రీక్లబ్ సత్కారం

నవతెలంగాణ-అంబర్‌పేట

భవిష్యత్‌లో జరిగే పోటీల్లో కూడా దేశం, రాష్ట్రం గర్వించేలా రాణిస్తానని అర్జున అవార్డు గ్రహీత, ఐబీఏ మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ విజేత నిఖత్ జరీన్ అన్నారు. క్రీడల్లో ఇటీవలి అత్యుత్తమ విజయాలు సాధించిన నిఖత్ జరీన్‌తో పాటు హైదరాబాద్ సీనియర్ క్రికెట్ మహిళా జట్టు వైస్-కెప్టెన్ ప్రణవి చంద్రను కంట్రీ క్లబ్ చైర్మన్ వై.రాజీవ్ రెడ్డి సత్కరించారు. బుధవారం కంట్రీక్లబ్‌లో ఏర్పాటు చేసిన సన్మాన వేడుకలో వారి ఇరువురిని రాజీవ్ రెడ్డి ఘనంగా సత్కరించి, నిఖత్ జరీన్, ప్రణవి చంద్రలకు కంట్రీ క్లబ్ గౌరవ సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నిఖత్ జరీన్ మాట్లాడుతూ మార్చిలో ఢిల్లీ వేదికగా జరగనున్న వరల్డ్ చాంపియన్షిప్ కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సారి బంగారు పతకం సాధించడమే లక్ష్యమన్నారు. సన్మానాలు, సత్కారాలు బాధ్యతలను మరింత పెంచడమే కాదు, బాధ్యతను కూడా గుర్తు చేస్తాయన్నారు. కంట్రీ క్లబ్‌లో సభ్యత్వం అందుకోవడం, క్లబ్‌లో భాగం కావడం సంతోషంగా ఉందన్నారు. కంట్రీ క్లబ్ గ్రూప్ చైర్మన్ వై.రాజీవ్‌రెడ్డి మాట్లాడుతూ "ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో క్రీడలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా కోవిడ్ తర్వాత ఇప్పుడు దేశంలో పలు రకాల స్పోర్టింగ్ లీగ్‌లను ప్రవేశపెట్టడంతో ఎక్కువ మంది ఇతర భారతీయ క్రీడలపైనా ఆసక్తి కనబరుస్తున్నారన్నారు. కంట్రీ క్లబ్ డీఎన్ఏ ప్రారంభమైనప్పటి నుంచి క్రీడాభివృద్ధికి ఎల్లప్పుడూ తోడ్పాటుని అందిస్తుంది. దేశవ్యాప్తంగా క్రీడా కార్యక్రమాలు, క్రీడాకారులకు ప్రోత్సాహకాలు తదితరాలతో పాటు కంట్రీ క్లబ్ మూడు దశాబ్దాల్లో వివిధ కార్యకలాపాలను చేపట్టింది" అని తెలిపారు.



వీరోచిత పోరాట యోధుడు ఓబన్న

నవతెలంగాణ-బంజారాహిల్స్

తెల్ల దొరలపై వీరోచిత పోరాటం చేసిన యోధుడు ఒడ్డె ఓబన్న సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే కొనియాడారు. జూబ్లీహిల్స్ డివిజన్, ఫిలింనగర్ ప్రాంతంలో ఒడ్డె ఓబన్న జయంతి వేడుకల కార్యక్రమంలో ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఓబన్న జయంతి సందర్భంగా ఆ దేశభక్తుని త్యాగాలను, భావితరాలకు స్ఫూర్తినిచ్చే ఓబన్న చరిత్రను అందరూ తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సోదరులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

జావేద్ హబీబ్ హెయిర్ అండ్ బ్యూటీ సలోన్ ప్రారంభం

నవతెలంగాణ-అంబర్‌పేట

భారతదేశంలోనే అత్యంత ఫేవరెట్ అయిన జావేద్ హబీబ్ సెలూన్ 148వ బ్రాంచ్ కాప్రా జమ్మిగడ్డ వద్ద ప్రారంభమైంది. ప్రముఖ దేశంలోని హెయిర్ కటింగ్‌లో ప్రసిద్ధి చెందిన లెజండ్ జావేద్ హబీబ్‌ను ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి నూతన బ్రాంచ్‌ను ప్రారంభించారు. అధునాతన హెయిర్ స్టైల్స్, ఇతర సేవలు అందించడం ద్వారా కస్టమర్లకు జావేద్ హబీబ్ బ్యూటీ సలోన్ పూర్తిస్థాయి సంతృప్తిని అందిస్తున్నాయి. కొత్త బ్రాంచి ప్రారంభం సందర్భంగా జావేద్ హబీబ్ సెలూన్ల నిర్వాహకులు భాగ్యవతి మల్లేశం మాట్లాడుతూ "హైదరాబాద్ లాంటి మెట్రో నగరాల్లో జనాలకు మంచి అనుభవం ఉన్న హెయిర్ స్టైలిస్టులు కావాలి. పార్టీలకు వెళ్లేవారికి, వాటిలో బాగా కనిపించాలని అనుకునే వారికి



జావేద్ హబీబ్ సెలూన్లు అత్యుత్తమ సేవలు అందిస్తాయి. అత్యాధునిక టెక్నాలజీలో శిక్షణ పొందాను. జావేద్ హబీబ్ సెలూన్‌లో ఉన్న సిబ్బంది అందరూ తగిన శిక్షణ పొందినవారే" అన్నారు.

గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి

నవతెలంగాణ-ముషీరాబాద్



ఎలాంటి ఉపయోగం లేని గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి కేంద్ర ప్రభుత్వాన్ని ఓ ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాకముందు, కాంగ్రెస్ నియంతృత్వాన్ని, అవినీతిని ప్రశ్నించి, స్వదేశీ ఆత్మాభిమానాన్ని, జాతీయతను రెచ్చగొట్టి 2014లో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నిన్న తమిళనాడు అసెంబ్లీ సమావేశం వరకు ప్రజాస్వామ్య రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపరచడానికి గవర్నర్ వ్యవస్థను ఏజెంట్ గిరి వ్యవస్థగా వాడుకుంటుందని విమర్శించారు. భారత లౌకిక, గణతంత్ర, సెక్యులర్, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ప్రజాస్వామ్యం స్థానంలో నిరంకుశ రాచరిక అధ్యక్ష పరిపాలనకు ఆరాటపడుతున్న క్రమంలోనే తమిళనాడులో అనాగరికంగా ఆ రాష్ట్ర గవర్నర్ శాసనసభ సమావేశాల్లో వ్యవహరించారని తెలిపారు. పూలే, అంబేద్కర్, పెరియార్ పేర్లను ఉచ్చరించకుండా గవర్నర్ ప్రసంగం చేయడం ఇది రాష్ట్ర ప్రభుత్వాన్ని అవమానించడమే అన్నారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నందుకు శాసనసభ సమావేశాన్ని గవర్నర్ బహిష్కరించి వెళ్లడం నిరంకుశత్వ లక్షణాన్ని గవర్నర్ బట్టబయలు చేసుకున్నాడని తెలిపారు. ప్రజాస్వామ్య ప్రభుత్వాలను అస్థిరపరిచే కేంద్ర ప్రభుత్వ కుట్రలో భాగమేననీ, ఈ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం విడనాడాలని సూచించారు.

సంస్కృతీ సాంప్రదాయాలను పిల్లలకు నేర్పించాలి



నవతెలంగాణ-ఓయూ

పండుగలు, సంస్కృతీ సాంప్రదాయాలను పిల్లలకు పేరెంట్స్ నేర్పించాలని నగర మాజీ మేయర్, బీజేపీ రాష్ట్ర నాయకురాలు కార్తీకా చంద్రారెడ్డి పేర్కొన్నారు. బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో శాంతినగర్ అంబేద్కర్ యువజన సేవా సంఘం ఆవరణలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. స్థానిక మహిళలు ఎంతో ఉత్సాహంగా ముగ్గుల పోటీల్లో పాల్గొని రంగు రంగుల ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా కార్తికారెడ్డి పోటీల్లో పాల్గొన్న స్థానిక మహిళలు, అమ్మాయిలను అభినందించారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీ పద్మజ, అధికార ప్రతినిధి శారదా మల్లేష్, నగర నాయకురాలు అనిత, బీజేపీ సికింద్రాబాద్ అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, నగర కార్యదర్శి మల్లికంటి వీరన్న, యు.మల్లేష్, మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షురాలు దుర్గాబాయి, కంటెస్టెడ్ కార్పొరేటర్ మంద అశ్విని సురేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి శ్యామల, అనూషతో పాటు పలువురు, తదితరులు పాల్గొన్నారు.

మాటలను తూటాలుగా పేల్చిన పరుచూరి బ్రదర్స్



నవతెలంగాణ-కల్చరల్

ఇంద్ర, కర్తవ్యం, సమర్ సింహారెడ్డి వంటి ఫ్యాక్షన్ సినిమాల్లో మాస్ సంభాషణలు రాసిన పరుచూరి బ్రదర్స్ సామాజిక సామ్యవాద కమ్యూనిజం భావాలను తమ రచనలో పండించారని ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కే.వీ.రమణ అన్నారు. రవీంద్రభారతి ప్రధాన వేదికపై ప్రముఖ సాంస్కృతిక సంస్థ యువకళా వాహిని నిర్వహణలో విఖ్యాత నటుడు నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా పరుచూరి వెంకటేశ్వరరావు, పరుచూరి గోపాలకృష్ణ (పరుచూరి బ్రదర్స్)కు ఎన్.టీ.ఆర్ విశిష్ట రచనా పురాస్కార ప్రదానోత్సవం సభ జరిగింది. ముఖ్య అతిథిగా డాక్టర్ రమణ పురస్కారం బహుకరించి మాట్లాడారు. తెలుగు చిత్రసీమలో ఒక ఒరవడిని సంభాషణలలో సృష్టించిన పరుచూరి బ్రదర్స్ సంభాషణలు ప్రజల నుంచి విశేష ఆదరణ పొందారని కొని యాడారు. అధ్యక్షత వహించిన కళా పోషకుడు సారిపల్లి కొండలరావు మాట్లాడుతూ వెంకటేశ్వరరావు, గోపాలకృష్ణలు శరీరాల వేరైనా వారి ఆత్మ ఒక్కటేనని అన్నారు. ఎన్.టి.ఆర్ ఆశీస్సులతో పరుచూరి బ్రదర్స్ గా సినీ రంగంలో చరిత్ర సృష్టించారని అన్నారు. చిత్ర దర్శకుడు గోపాల్ ప్రతిధ్వని తన తొలి సినిమా అని, దీనికి సహకరించిన పరుచూరి బ్రదర్స్ సహా ప్రయాణం ఇంద్ర, బొబ్బిలి రాజా వంటి హిట్ సినిమాలు అందించటానికి దోహదపడిందని వివరించారు. రంగస్థల నటుడు గుమ్మడి గోపాలకృష్ణ, కవి వెనిగళ్ల రాంబాబు, నటి శివ పార్వతి తదితరులు సభలో పాల్గొనగా సంస్థ అధ్యక్షుడు లంకా లక్ష్మీ నారాయణ స్వాగతం పలుకగా భాగి శాస్త్రి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ రచించిన ఎన్టీఆర్ నా దేవుడు సంపుటిని రమణ ఆవిష్కరించారు. కార్యక్రమం తొలుత మణిశాస్త్రి, వినోద్ బాబు బృందం ఎన్టీఆర్ చిత్రాల్లోని పాటలు ఆకట్టుకున్నాయి

త్యాగరాజ స్వామి కీర్తనలు తెలుగు భాషా సంపద



నవతెలంగాణ-కల్చరల్

త్యాగరాజ స్వామి కీర్తనలు సంగీతపరంగా ఉన్నతం కాగా తెలుగు భాషా సంపద అని పర్యాటక అభివృద్ధి సంస్థ శ్రీనివాస్ గుప్తా అన్నారు. త్యాగరాయ గాన సభ నిర్వహణలో కళాసుబ్బారావు కళా వేదికపై త్యాగరాజు ఆరాధన ఉత్సవాలలో భాగంగా నాట్య గురువు జీ.వాసు, శిష్య బృందం కూచిపూడి శైలిలో త్యాగరాజ కీర్తనలు నర్తించారు. ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ పాల్గొని కళాకారులను సత్కారం చేశారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన సభలో బండి శ్రీనివాస్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ వారి సహకారంతో సుభాష్‌నగర్ 130 డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తన డివిజన్ పరిధిలో చాలామంది పేద ప్రజలు, చాలా స్లం ఏరియాల్లో ఉన్నాయని, పేదలను దృష్టిలో ఉంచుకొని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన యజమాన్యానికి హేమలత సురేష్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ క్యాంపులో బీపీ చెకప్, షుగర్ టెస్ట్, అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. ఈ క్యాంపులో టెస్టులు చేసుకున్న వారికి అవసరమైతే చికిత్స, వైద్యం కూడా ఉచితంగా నారాయణ మల్లారెడ్డి హాస్పిటల్‌లో చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వనాజ్, అంకిత్, మంగ, సత్యవాణి, శిరీష, విజయ్, ప్రభాకర్, తిరుపతి, నాయకులు, మహిళలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటికలో వసతులు కల్పిస్తాం

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

చీర్యాల గ్రామంలోని శ్మశానవాటికలో వసతులు కల్పిస్తామని సర్పంచ్ తుంగధర్మేందర్ అన్నారు. బుధవారం గ్రామంలోని జనరల్ శ్మశాన వాటిక వద్ద భర్నింగ్ ప్లాంట్, స్టోర్ రూమ్, షెడ్డు ను నిర్మాణము చేయుటకు గాను గ్రామ పంచాయతీ నిదుల నుండి సుమారు రూ, 6 లక్షల రూపాయలతో నిర్మాణము చేయుటకు సర్పంచ్ శంకుస్థాపన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ చీర్యాల గ్రామంలో ప్రజలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలియజేశారు. కార్యకరంలో ఉప సర్పంచ్ జిల్లాల తిరుమల్ రెడ్డి, వార్డు సభ్యులు రామిడి రాం రెడ్డి, బర్లపాటి ఆంజనేయులు, శివలింగాల గౌరిశంకర్, మల్లరపు శ్రీహరి, కోలా బాల్ రాజు, ఆర్.చంద్రారెడ్డి,ఆర్.సత్తిరెడ్డి, చిందం అరుణ్, ఎస్.శశిధర్ రెడ్డి పాల్గొన్నారు.



నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్‌నగర్‌లో ఓడ్డేరి ఓబన్న విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నా మంత్రి మల్లారెడ్డి. మర్రి.రాజశేఖర్..జిల్లా అధ్యక్షుడు.ఇరుగాదిండ్ల తిరుపతి.

-నవతెలంగాణ,జవహర్‌నగర్

రైతులే దేశ సంపదకు వెన్నెముక

రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రైతులే దేశ సంపదకు వెన్నుముక అని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందర్ రాజన్ అన్నారు. తెలంగాణా రాష్ట్రంలోని త్రివేణి విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు 'జై జవాన్-జై కిసాన్-జై విజ్ఞాన్' నినాదంతో రైతులకు జవానులకి మద్దతుగా విరాళాలు సేకరించి బుధవారం రాజ్ భవన్‌లో తెలంగాణా గవర్నర్ డా.తమిళిసైని కలిసి 1,00,116/- రూపాయల చెక్కు (ఒక లక్ష నూట పదహార్లు)లు విరాళాన్ని విద్యాసంస్థల డైరెక్టర్ డా.వీరేంద్ర చౌదరి అధ్యాపక బృందం విద్యార్థులతో కలిసి అందచేశారు. ఈ సందర్భంగా గవర్నర్ విద్యార్థులను, ప్రోత్సహిస్తున్న యాజమాన్యాన్ని అభినందిం చారు. విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక అంశాలపై అవగాహన కల్పిస్తూ ఇటువంటి గొప్ప కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్.వీరేంద్రచౌదరి మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు విద్యతోపాటు సమాజాభివృద్ధికి ప్రతి విద్యా సంవత్సరం ప్రణాళికాబద్ధంగా వారి వంతు కృషి చేస్తారని తెలిపారు. క్రమశిక్షణకు మారుపేరు తమ త్రివేణి విద్యాసంస్థల విద్యార్థులని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఓ సుబ్బారావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో పర్యటించిన లడ్డక్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సభ్యులు

నవతెలంగాణ-మేడ్చల్



తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న వివిధ అభివృద్ధి పథకాలు జిల్లా, మండల స్థాయి లో జరిగే పరిపాలన విధానాలు తెలంసుకోవడానికి బుధవారం లడ్డక్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సభ్యులు పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా, మండల స్థాయి అధికారులు వారికి పలు విషయాలు వివరించారు. అనంతరం మునీరాబాద్‌లో పర్యటించి పల్లె ప్రకృతి వనం, తెలంగాణ క్రీడా ప్రాంగణం, నర్సరీ, వైకుంఠ దామంను సందర్శించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెడ్పీ చైర్మెన్ శరత్‌చంద్రారెడ్డి, సీఈఓ దేవసహాయం, జిల్లా పంచాయతీ అధికారి రమణ మూర్తి, ఎంపీపీ రజిత, రాజ మల్లారెడ్డి, జెడ్పీటీసీ శైలజ, విజయానంద రెడ్డి, ఎంపీడీఓ పద్మావతి, తహసీల్దార్ సరిత, ఎంపీవో వినూత్న, సర్పంచులు, ఎంపీటీ సీలు, పంచాయితీ కార్యదర్శులు, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. మునీరాబాద్ గ్రామంలో సర్పంచ్ గణేష్, బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు రాగ జ్యోతి, పంచాయతీ కార్యదర్శి ప్రమీల, వార్డు సభ్యులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

టీవీఆర్ మోడల్ హై స్కూల్లో ఘనంగా ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

బుధవారం సాక్షి ఆధ్వర్యంలో టీవీఆర్ మోడల్ హైస్కూల్ యాజమాన్యంతో ముగ్గుల పోటీ లను నిర్వహించారు. టీవీఆర్ గ్రూప్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ టి.వంశీరెడ్డి ఆధ్వర్యంలో అపురూప కాలనీ టీవీఆర్ స్కూల్లో ఘనంగా ముగ్గుల పోటీలు జరిగాయి. ఈ ముగ్గుల పోటీల్లో అపురూపకాలని, ఎస్సార్ నాయక్‌నగర్ తదితర ప్రాంతాల నుంచి వచ్చి సుమారు 45 మంది మహిళలు పాల్గొన్నారు. వారిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు కుత్బుల్లాపూర్ సాక్షి రిపోర్టర్, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ మెంబర్‌గా ఎన్నికైన రంగు వెంకట్ మరియు డైరెక్టర్ వంశీ, వంశీరెడ్డి చేతుల మీదుగా మహిళలకు బహుమతులు అందజేశారు. సంక్రాంతి పండుగ శుభ సూచికంగా అంతరించిపోతున్న భారతీయ సంస్కృతికి చిహ్నమైన ఈ రంగవల్లి కార్యక్రమం ప్రత్యేక నిదర్శనం. వంశిరెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతికి విలువలు ఇచ్చే ప్రతి పండగనే ప్రత్యేకతని మా పాఠశాలలో కనబరుస్తాం, సంస్కృతి విలువలను పెంపొందించే విధంగా కార్యక్రమాలు చేపడతాం. అందులో భాగంగానే రంగవల్లి, బతుకమ్మ వంటి పండుగలను నిర్వహించి మా మహిళా పేరెంట్స్ అందరిని ఆహ్వానిస్తూ ఉంటాం ...అందుకు సహకరించే పాఠశాల శ్రేయోభిలా షులకు, పేరెంట్స్‌కి సంక్రాంతి శభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ పార్టీ నాయకుల జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మేడ్చల్



మేడ్చల్ మండల పరిధిలోని డబిల్‌పూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల జన్మదిన వేడు కలు సీనియర్ నాయకులు భాగ్యరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం డబిల్‌పూర్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, తలారి సత్యనారాయణ ముదిరాజ్‌ల పుట్టినరోజు సందర్భంగా పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు శాలువాలు కప్పి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కులు నాటారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రామోదర్‌రెడ్డి, హరిబాబు, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు తలారి అశోక్ ముదిరాజ్, శ్రీను, వినోద్, జింకల నరేష్, బీఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షుడు ఆనంద్ బాబు, సారా రాజశేఖర్, విజయ్, గిరీష్, రాజశేఖర్, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-కాప్రా

ఈసీఐఎల్ కమలనగర్‌లో శామ్యూల్ కుమార్ ఆధ్వర్యం లో నూతనంగా ఏర్పాటు చేసిన సృజన తెలంగాణ తలసేమి యా సొసైటీ బ్లడ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసిన జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ , జీహెచ్ఎంసీ మాజీ- స్టాండింగ్ కమిటీ మెంబర, బయోడైవర్ సిటీ మెంబెర్ గోళ్ళురి ఆంజయ్య, ప్రవీణ్ తదితరులు హాజరయ్యారు.

అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది

హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్, నాగార్జున హోమ్స్‌లో రూ.30.00 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్ పనులను జీహెచ్ఎంసీ అధికారులు, కాలనీవాసులతో కలసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ హైదర్‌నగర్ డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ



రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీల సహకారంతో డివిజన్ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు. అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసి ఏఈ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, నాగార్జున హోమ్స్ కాలనీవాసులు వెంకట రత్న కుమార్, కడియాల శివ, శ్యామ్, పి ఎస్ కే వర్మ బాలకృష్ణ, డి ఎస్ రాజు, సోమ రాజు తదితరులు పాల్గొన్నారు.

బైకు ఢీకొని ఇద్దరికి గాయాలు

నవతెలంగాణ-బాలానగర్

రోడ్డు దాటు తున్న ఓ వ్యక్తిని అతివేగంగా వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో అతనితో పాటు ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఓ మహిళకు కూడా గాయాలయ్యాయి. ఈ సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ కె.భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం కబీర్ నగర్ కు చెందిన క్యాబ్ డ్రైవర్ నాయిని శంకర్ (37) బాలానగర్ ఫ్లైఓవర్ సమీపంలో రోడ్డు దాటుతుండగా కూకట్ పల్లి నుండి బాలానగర్ వైపు వస్తున్న ద్విచక్ర వాహనం వేగంగా వచ్చి శంకర్ ను ఢీకొట్టింది. దీంతో శంకర్, అతనితోపాటు ద్విచక్ర వాహనం వెనక కూర్చున్న బాలప్రవళిక (24) కింద పడి తీవ్రంగా గాయపడ్డారు. వారిని సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. కాగా బైకు నడుపుతున్న సాయిరాంకు ఎలాంటి గాయాలు కాలేదు. ఊబర్ ద్విచక్ర వాహనంపై బాలప్రవళికను తీసుకెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వడ్డే ఓబన్న సేవలు మరువలేనివి

జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంబీపూర్ రాజు అన్నారు. బుధవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మహాలక్ష్మి నగర్‌లో జరిగిన వడ్డే ఓబన్న జయంతి వేడుకలకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహనీయుల అడుగుజాడల్లో నడిచినప్పుడే వారికి నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ, అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, పార్టీ శ్రేణులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

10 కే/ఎల్ బస్సును పునరుద్ధరించాలి

కార్పొరేటర్ మహేందర్ కొడిచెర్ల

నవతెలంగాణ-కూకట్‌పల్లి



మోతినగర్, కబీర్ నగర్ బస్సు స్టాప్, కేపిహెచ్‌బీ 4వ ఫేస్ నుండి సికింద్రాబాద్ వయా ఖైతలపూర్, మూసాపేట్ గుండా వేళ్ళు 10కే/ఎల్ బస్సు గతంలో ఉండేదని దానిని నిలిపి వేయడం జరిగింది, దానికి కారణాలు ఏవైనప్పటికి మళ్ళీ బస్సును ఈ రూట్ గుండా నడిపే విధంగా చూడాలని డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఏఎస్ రాజు కి, కూకట్‌పల్లి డిపో మేనేజర్ మహ్మద్ ఇసాక్‌కి వినతి పత్రం అందజేసిన మూసాపేట్ కార్పొరేటర్ మహేందర్ కోడిచెర్ల, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మోతి నగర్ ఏరియాలో అనేక మంది పెద్ద వారు ఉన్నారని ,వారు ప్రయాణించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బస్సు షెల్టర్ ఏర్పాటు చేయడం ద్వారా వారికి బస్సు కొరకు వేచి ఉండటానికి వీలుగా ఉంటుందని, కే పి హెచ్ బీ 4వ ఫేస్ నుండి సికింద్రాబాద్ స్టేషన్ వరకు, వయా ఖైతల పూర్, మూసాపేట్ గుండా వేళ ్ళ బస్సును కోవిడ్‌కి ముందు వరకు వచ్చేదని, కోవిడ్ తరవాత నుండి ఆ సౌకర్యాన్ని నిలిపివేశారని, దాని మూలంగా స్టేషన్ కు వేళ్ళు కార్మికులు, ఆలాగే వేరే జిల్లాలకు వేళ్ళు వారికి రైలు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, కాబట్టి వెంటనే బస్సు పాత పద్ధతిలోనే 10 కే/ఎల్ బస్సు ను పునరుద్దరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర స్వామి, పోలాకి కిషోర్ , వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

స్వామీ వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని యువత అన్ని రంగాల్లో రాణించాలి

నవతెలంగాణ-కూకట్‌పల్లి



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కూకట్‌పల్లి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కన్వీనర్ ప్రతీక్ గౌడ్ అధ్యక్షతన, పిఎన్ఎం స్కూల్లో స్వామి వివేకానంద 160 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్.జానారెడ్డి పాల్గొని మాట్లాడుతూ, యువతకు నిత్యం స్ఫూర్తి వివేకనంద అని 1893లో జరిగిన ప్రపంచ సర్వమత సమ్మేళనంలో భారతీయ తత్వాన్ని, వేదాంతాన్ని ,సనాతన హైందవ ధర్మాన్ని, తమ ప్రసంగం ద్వారాప్రపంచ దేశాలకు అద్భుతంగా ప్రసంగించి వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి జిల్లా కన్వీనర్ ప్రతీక్, నగర కార్యదర్శి ఆకాష్, జిల్లా మహిళా కన్వీనర్ భావజ్ఞా మరియు ఏబీవీపీ కార్యకర్తలు సునీల్, పవన్, హితీష్, గణేష్, భరత్, అనూక్, రాఘవేంద్ర, ఆయుష్ వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-కాప్రా

కాప్రా సర్కిల్ పరిధిలోని సౌత్ కమలానగర్‌లో కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్, అడ్వైజరీ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు బుధవారం సీనియర్ సిటిజన్ పార్క్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు స్థానిక మహిళలు పెద్ద ఎత్తున హాజరై ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన మహిళకు డివిజన్ కార్పొరేటర్, శిరీషా సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులతో కలిసి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కొత్త అంజిరెడ్డి, కాలనీ కార్యదర్శులు అధ్యక్ష కార్యదర్శులు బేతాల బాల రాజు, పైళ్ల శంకర్ రెడ్డి, కోశాధికారి చెన్నమనేని మనోహర్‌రావు, చీఫ్ అడ్వైజర్ బొజ్జ రాఘవరెడ్డి,కమిటి సభ్యులు జనార్ధన్ గౌడ్,యం.ఎన్.చారి, రామచందర్ రావ్, సహదేవా,



మాధవరావ్,మధుసూధన్ రెడ్డి,చిన్న యాదవ్, కాలని వాసులు మహిళలు హేమలత, వైపద్మాగౌడ్, వాణి యశోధ, ప్రమీళ, రామాచారి, వంజరి ప్రవీణ్,తదితరుల మహిళలు కాలనీలవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

హెచ్ఎంటీ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

హెచ్ఎంటి సీఎండి పంకజ్‌గుప్తతో సమావేశమైన ఎమ్మెల్యే



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, చింతల్‌లోని హెచ్ఎంటి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని ఎమ్మెల్యే కేపి వివేకానంద్ తెలిపారు. ఈ మేరకు బుధవారం హెచ్ఎంటీ సీఎండి పంకజ్‌గుప్త (ఛైర్మెన్)తో కలిసి హెచ్ఎంటీ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హెచ్ఎంటీ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్‌లో ఉన్న జీతాల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కంపెనీలో ప్రొడక్షన్‌కి అవసరమయ్యే వర్కింగ్ క్యాపిటల్, కొత్త నియామకాలపై ప్రత్యేక చొరవ చూపి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదేవిధంగా పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు 5 సంవత్సరాల నుండి పీఎఫ్, గ్రాట్యుటీ, పెన్షన్, ఈఎల్ ఎన్‌క్యాష్‌మెంట్ మరియు సెటిల్‌మెంట్ అలవెన్స్‌ల వరకు న్యాయబద్ధంగా రావాల్సింది నిలిపివేయడంతో రిటైర్డ్ ఉద్యోగులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, వారికి వెంటనే న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎండిని కోరారు. దీంతో సీఎండి సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు శ్రీశైలం, ఆనంద్, రవి, శ్రీనివాస్ నాయక్, చారి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ గ్రామర్ స్కూల్‌లో మెగా మెడికల్ క్యాంపు

కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారిని కలిసిన రాగిడి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

విజ్ఞాన్ గ్రామర్ స్కూల్ ఇందిరానగర్, హెచ్‌బీ కాలనీ డివిజన్‌లో నిర్వహించిన మధుర చారిటబుల్ ట్రస్ట్ మెగా మెడికల్ క్యాంపులో కంటి పరీక్షలు చేయించుకున్న 12 మందికి వెంటనే ఆసుపత్రికి పంపించి ఆపరేషన్లు చేయించడం జరిగింది. వారితోపాటు మరో 24 మందిని హాస్పిటల్లో కంటి ఆపరేషన్ కొరకు తీసుకెళ్లడం జరిగింది. కంటి ఆపరేషన్లు చేయించుకున్న 12 మందిని ఆసుపత్రికి వెళ్లి వారిని పలకరించి, వారి యోగక్షేమాలు మధుర చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి తెలుసుకున్నారు. అనంతరం ఆపరేషన్ చేయించుకున్నవారికి రాగిడి లక్ష్మారెడ్డి పండ్లు, ఫలహారాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, చర్చి కాలనీ రాజు, ఉప్పల్ ఎస్సీ సెల్ వైస్ ఛైర్మెన్ నరేష్, శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

సేవా రంగంలో రాణించడం గొప్ప విషయం

నవతెలంగాణ-కూకట్‌పల్లి



మహిళలు వివిధ రంగాలతో పాటుగా సేవా రంగాల్లోను రాణించడం గొప్ప విషయమని హై కోర్ట్ జడ్జ్ మారేపల్లి నంద అన్నారు. తెలంగాణ రాష్ట్ర బిసి సమాజం నిర్వహించిన మహిళా సాధికారత సదస్సులో , అవని స్వచ్చంద సేవా సంస్థ వ్యవస్థాపకురాలు, శిరీష సత్తుర్ మహిళలకు, చిన్నారులకు, విద్యార్థులకు అన్ని విధాలుగా ఆదుకుంటూ, చేస్తున్న సేవలను గుర్తించి శిరీష సత్తుర్ హై కోర్ట్ జడ్జ్ మరేపల్లి నంద సన్మానించారు.